
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
శనివారం 6 జనవరి 2018

'అటల్ టింకరింగ్' ల్యాబ్‌కు
నాలుగు హైస్కూళ్ల ఎంపిక



అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు ఎంపికైన సిద్దిపేట పట్టణంలోని ఇందిరానగర్ హైస్కూల్ 2



నల్లపోచమ్మ చెరువును మింగేస్తున్నారు

- కొండ(నల్ల)పోచమ్మా ఇదేమి చిత్రం తల్లీ..
- చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ వెంచర్?
- నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న 'మట్టి' పనులు
- దారికోసం దర్జాగా ఏనెకట్ట కోత
- నాగపురి చెరువుకు నీటిమళ్లింపు కాలువ పూడ్చివేత!
- నిద్ర'మత్తు'లో అధికార యంత్రాంగం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు, గ్రామస్థులు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

5

భూమి చదును కోసం ఏనెలను తొలుస్తున్న దృశ్యం



నల్లపోచమ్మ చెరువును ఆనుకుని మట్టితో నింపిన దృశ్యం, ఇన్‌సెట్‌లో కొండపోచమ్మ ఆలయం



సిద్దిపేట పట్టణంలోని పలు గోడలకు అందంగా వేసిన చిత్రాలు

స్వచ్ఛతకు సిద్ధం

- 'స్వచ్ఛసర్వేక్షణ్' పోటీలో జిల్లాలోని 4 మున్సిపాలిటీలు
- సిద్దిపేటపైనే పట్టణవాసుల ఆశలు
- గతేడాది 45వ స్థానం, ఈసారి మొదటి పది స్థానాలపైనే గురి
- త్వరలో పరిశీలించనున్న కేంద్ర బృందం

4



హోటల్ ఎదుట ఏర్పాటు చేసిన స్వచ్ఛ సర్వేక్షణ్ ఫ్లెక్సీ



డయాలసిస్ కేంద్రంలో వైద్యసేవల గురించి అడిగి తెలుసుకుంటున్న డాక్టర్ అశోక్

డయాలసిస్ సెంటర్‌కు మరో వరం

- మంత్రి హరీశ్ చొరవతో మరో ఐదు యూనిట్లు
- సిద్దిపేట కేంద్రాన్ని పరిశీలించిన డయాలసిస్ సెంటర్ రాష్ట్ర ఇన్‌చార్జి అశోక్

5

'బాలవికాస'కు అండగా నిలుస్తాం

- రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా ఆదర్శం
- గ్రామం అభివృద్ధి జరగాలంటే మహిళలతోనే సాధ్యం
- కలిసుంటే ఏదైనా సాధించొచ్చు
- జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి

20లో



జన్మదిన వేడుకల్లో అనాథ బాలబాలికలతో కేక్‌ను కట్ చేయిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, బాలవికాస ప్రతినిధి శౌరిరెడ్డి, పలువురు

భక్తి

వైదిక కార్యక్రమాల్లో శంఖపూజ ప్రధానం

» గౌరీభట్ల శ్రీనివాసశర్మ



కొమురవెల్లి రూరల్: వైదిక కార్యక్రమంలో శంఖపూజ ప్రధానమైంది. నిత్య పూజతో పాటూ విశేష కార్యక్రమాల్లో శంఖపూజ తప్పక చేయవలసిన విధి. సంకల్పం, కలశపూజ అనంతరం ఈ పూజను నిర్వహిస్తారు. సముద్ర జీవుల రక్షణ కవచంగా ఉండే శంఖంను పూజలో వాడడం సంప్రదాయం. 24 కేశవ నామాలతో కలశంలోని నీటిని శంఖంలో పోయాలి. శంఖం మధ్యలో బ్రహ్మను, శంఖంలో సూర్యుడిని, పృష్ఠ భాగంలో ప్రజాపతిని, అగ్రభాగంలో గంగ, సరస్వతీ దేవతలను, ఆవాహన చేసి పూజించాలి. శంఖంలోని నీటిని చేతిలోకి తీసుకుని అన్ని పూజా ద్రవ్యాలపైన, దేవతామూర్తి పైన, పూజచేసే వారిపైన చల్లాలి. తిరిగి శంఖాన్ని కలశంలోని నీటితో నింపి దేవతాస్థలంలో పెట్టాలి. తద్వారా తర్వాతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించే అర్హతను సాధించొచ్చు. అభిషేకానికి దక్షిణావృత శంఖాలు విశిష్టమైనవిగా భావిస్తారు. శంఖం పూరించడం వల్ల వచ్చే శబ్దం శంకరుడికి ప్రీతిపాత్రమైందని శాస్త్రోక్తం. ప్రాచీనకాలంలో యుద్ధం ప్రారంభ, అంతిమ సమయాలను గుర్తించడానికి సమర శంఖం పూరించేవారు. మహాభారత యుద్ధంలో కృష్ణుడు ఉపయోగించిన శంఖాన్ని పాంచజన్యంగా పిలుస్తారు. శంఖంలో పోసిన తులసీదళం వేసిన అభిషేక ద్రవ్యాన్ని తీర్థంగా భావిస్తారు.

ఉద్యోగపర్వం

ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

» టీపీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్



జిన్నారం, జనవరి, 5: రాష్ట్రంలోని ప్రైవేట్ ఉద్యోగుల సంక్షేమానికి తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం కృషి చేస్తున్నది. ప్రైవేట్ రంగలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కార్మిక చట్టాల ప్రకారం వారికి వేతనాలు, ఇతర సౌకర్యాలు అందడం లేదు. మండల పారిశ్రామిక వాడల్లో కార్మిక సమస్యలపై త్వరలో ఆధ్యయనం చేస్తాం. సంఘం 10 వార్షికోత్సవాన్ని 7న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నాం. ఇందులో ప్రైవేట్ రంగంలో పనిచేసే అన్ని వర్గాల వారు పాల్గొనాలి.

కూల్‌గ్లాస్.. స్మార్ట్ లుక్



» చలువ కళ్లద్దాలకు రోజురోజుకూ పెరుగుతున్న క్రేజ్

» వివిధ మోడళ్లలో మార్కెట్‌లో లభ్యం

బెజ్జంకి, జనవరి 5: ఫ్యాషన్ ప్రపంచంలో చలువ కళ్లద్దాల క్రేజ్ రోజు రోజుకూ పెరుగుతున్నది. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత అభిరుచికి తగ్గట్లుగా మార్కెట్లో పలు రకాల కూలింగ్ గ్లాస్‌లు సందడి చేస్తున్నాయి. ఒకప్పుడు ప్రముఖులకు, సినీ తారలకే పరిమితమైన కళ్లద్దాలు నేడు సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చాయి. దుమ్ము, దూలి సూర్య కిరణాల నుంచి కళ్లను కాపాడుకోవడానికి చాలా మంది కళ్లద్దాలను వాడుతున్నారు. యువత మాత్రం కొత్తదనం కోసం చలువ కళ్లద్దాలపై మక్కువ చూపిస్తున్నారు. ముకాకృతులకు సరిపోయే విధంగా వివిధ రకాల డిజైన్లు ప్రస్తుతం మార్కెట్లో లభ్యమవుతున్నాయి.



ట్రెండ్

మార్కెట్లలో విక్రయిస్తున్న వివిధ రకాల కళ్లద్దాలు

చలువ అద్దాలతో నేత్రాలు సురక్షితం

సూర్య కాంతి నుంచి వెలువడే ఎక్కువ కాంతిని అడ్డుకుని కంటికి రక్షణగా నిలుస్తాయి. కళ్ల జోళ్లను ఒకప్పుడు బీచుల్లో ఎక్కువగా ధరించేవారు. ప్రస్తుతం ఎక్కువ మంది ద్విచక్రవాహనాలను నడిపేటప్పుడు ఈ అద్దాలను వాడుతున్నారు. వీటి వల్ల కళ్లలో దుమ్ము, దూళీ పడకుండా రక్షించుకోవచ్చు.

వివిధ మోడళ్లు

కొందరు పాత కాలపు లుక్ కోసం గుండ్రటి కళ్లద్దాలను ఎంచుకుంటున్నారు. రంగు రంగులతో ఉండేవి పేషియల్ ఫేస్‌ను బట్టి ఎంచుకోవాల్సి ఉంటుంది. మోడ్రన్‌గా ఉండాలంటే ప్లాస్టిక్‌తో చేసిన ఫ్రేమ్‌ను వినియోగిస్తారు.

టెంటెడ్, ప్రింటెడ్ గ్లాసులు

ఇందులో టెంటెడ్ అంటే సగం చలువ కళ్లద్దాలు. సగం మామూలు కళ్ల జోళ్లు ఉంటాయి. స్కిన్ టోన్‌ను బట్టి వీటిని ఎంచుకోవాలి. ఎప్పుడు బ్లాక్ గోల్డు మెటల్స్‌తో బోరు కొడితే ముదురు రంగులను ఎంచుకోవచ్చు. వీటిపై వివిధ జంతువుల ప్రింటెడ్ ఫ్రేమ్‌లు కూడా లభిస్తాయి. కాస్త ఫన్నీ లుక్ కోసం వీటిని ఎంచుకోవచ్చు.

మిర్రర్ గ్లాసెస్

మిర్రర్ గ్లాసులు ఎక్కువగా స్విమ్మింగ్, బీచుల్లో పెట్టుకుంటారు. ఇవి సూపర్ కూల్‌గా ఉంచడానికి సహకరిస్తాయి. సాదాసీదాగా కనిపించడానికి రెఫరర్‌శప్ ఫ్రేమ్‌లు స్త్రీ, పురుషులెవరైనా ఎంచుకోవచ్చు. పెద్ద పెద్ద ఫ్రేమ్‌లు, లెన్సులతో ప్రత్యేక లుక్ ఇచ్చి ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా మారిపోతాయి. ఇవి ఎదుటి వారిని ఇట్టే ఆకట్టుకుంటాయి.



గీతంలో సంప్రదాయ వస్త్రధారణ దినోత్సవం



సంప్రదాయ దుస్తులతో గీతం విద్యార్థులు

పటాన్‌చెరు, జనవరి5: సంప్రదాయ చీరలు, గాగ్రాలు, పంచెలతో గీతం విద్యార్థులు అలరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విభాగం జీహెచ్‌బీయస్‌లో సంప్రదాయ వస్త్రాధారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న వారంతా సంప్రదాయ దుస్తుల్లో వచ్చారు. ర్యాలీతో ప్రారంభమైన ఈ వేడుక క్యాట్‌వాక్, నృత్యాలు, సెల్ఫీలతో కొనసాగింది. ఇతరుల సంప్రదాయాలను కూడా గౌరవించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పసందైన విందు విద్యార్థుల కేరింతలు ఆహ్లాదకర వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



చీరల్లో గీతం విద్యార్థులు

అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు నాలుగు హైస్కూళ్ల ఎంపిక

» దేశ వ్యాప్తంగా 1500 పాఠశాలల్లో ల్యాబ్స్ ఏర్పాటు

» ఐదేళ్ల పాటు నిర్వహణ వ్యయం కేంద్ర ప్రభుత్వానిదే

సిద్దిపేట, జనవరి 5: ఉమ్మడి మెదక్ జిల్లాలోని నాలుగు హైస్కూళ్లు అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు ఎంపికయ్యాయి. తెలంగాణలో 29 పాఠశాలలు ఎంపికవగా, సిద్దిపేట జిల్లాలో మూడు, సంగారెడ్డి జిల్లాలో ఒక పాఠశాల ఎంపికైంది. సిద్దిపేటకు చెందిన ఇందిరానగర్ జడ్పీహెచ్‌ఎస్, సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడులోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్, గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ హైస్కూల్, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని నారాయణ హైస్కూల్ ఎంపికయ్యాయి. అటల్ బిహారీ వాజ్‌పాయ్ జన్మదినం సందర్భంగా దేశ వ్యాప్తంగా 1500 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను అటల్ ఇన్నోవేషన్ మిషన్ నీతి ఆయోగ్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేస్తారు. 500 మంది విద్యార్థులున్న ప్రాభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల ఆసక్తి, అనువైన వసతులు కలిగిన పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. దేవంలో పది లక్షల మంది విద్యార్థుల్లో నూతన ఆలోచనలు ప్రేరణ కలిగించడమే దీని ప్రధాన ఉద్దేశం, ఇందులో భాగంగా ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ వారు రూ. పది లక్షలతో అధునాతన సైన్స్ ల్యాబ్ ఏర్పరుస్తారు. 1,500 చదరపు అడుగుల ల్యాబ్ ఏర్పాటు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఐదేళ్ల పాటు దానికి సంబంధించిన నిర్వహణ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది.



ఇరుకోడులోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్

సిద్దిపేట పట్టణంలోని ఇందిరనగర్ జడ్పీహెచ్‌ఎస్ ఇప్పటికే అన్ని రంగాల్లో ముందుంది. నాట్కో ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతి గదులను ఏర్పాటు చేశారు. దీనికితోడు అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి పాఠశాల ఎంపికైంది. రూ. 10 లక్షలతో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఐదు సంవత్సరాలపాటు ల్యాబ్ మెయింటనెన్స్ కింద మరో రూ. పది లక్షలను మంజూరు చేస్తారు. ల్యాబ్‌ల్లో అత్యాధునిక పరికరాలు సాంకేతిక వికాసాన్ని పెంపొందించడానికి కావలసిన అన్ని వసతులు కల్పిస్తారు. అత్యాధునిక ఫర్నీచర్ విద్యార్థులకు కావలసిన వస్తువులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి చార్టులు పరికరాలు అందిస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రామస్వామి మాట్లాడుతూ తమ పాఠశాల అటల్ అటల్ టింకరింగ్ ల్యాబ్‌కు ఎంపికవడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల కృషితో పాఠశాల అభివృద్ధికి విద్యార్థులు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ ల్యాబ్ ఏర్పాటుతో విద్యార్థుల్లో మరిన్ని నైపుణ్యాలు పెంపొందించడానికి అవకాశముంటుందన్నారు. ఇరుకోడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాధారాం నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పాఠశాలలో అనేక వసతులు కల్పించినట్లు తెలిపారు. భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, విద్యాశాఖ కమిషనర్ కిషన్ తదితరులకు ధన్యావాదాలు తెలిపారు. గజ్వేల్ మండల పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఏటీఎల్‌కు ఎంపికవడంపై కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.



ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల

భార్యను చంపిన కేసులో యావజ్జీవ కారాగార శిక్ష

చిన్నకోడూరు, జనవరి 5: అదనపు కట్నం కోసం వేధించి భార్యను చంపిన కేసులో నిందితునికి యావజ్జీవ కారాగార విధిస్తూ ఆరో అదనపు జిల్లా జడ్జి ప్రతిమ తీర్పునిచ్చారు. కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన రాము కుమార్తె వినోదను చిన్నకోడూరు మండలం కందుకూరి చంద్రయ్య కుమారుడు శ్రీనివాస్‌కు 2005లో ఇచ్చి వివాహం జరిపించారు. వివాహమైన కొన్ని రోజుల నుంచే అదనపు కట్నం తేవాలని భార్య వినోదను శ్రీనివాస్ శారీరకంగా, మానసికంగా వేధించాడు. అంతేకాకుండా కొన్ని రోజుల తర్వాత రాధిక అనే మహిళను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఈ క్రమంలో వినోద పుట్టింటికి వెళ్లింది. 2015 మే17న వినోద వద్దకు శ్రీనివాస్ వెళ్లి గొడవ పడి, మెడకు బెల్టుతో ఉరేసి చంపేశాడు. వినోద సోదరుడు చిలుముల బ్రహ్మాచారి అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో చిన్నకోడూరు పోలీసులు విచారణ జరిపి నిందితుడిని రిమాండ్‌కు పంపించి శుక్రవారం కోర్టులో హాజరుపరచారు. పూర్తి విచారణ అనంతరం న్యాయమూర్తి ప్రతిమ యావజ్జీవ కారగార శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు.

డీఆర్డీవో ఆధ్వర్యంలో జాబ్‌మేళా



స్వామిగౌడ్‌ను సన్మానిస్తున్న గ్రామస్థులు

సిద్దిపేట రూరల్, జనవరి 5: నిరుద్యోగ యువతి, యువకుల కోసం డీఆర్డీవో ఆధ్వర్యంలో 9న సిద్దిపేటలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డీఆర్డీవో పీడీ స్వామిగౌడ్ తెలిపారు. శుక్రవారం పుల్లూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సావిత్రీబాయి జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్థులు సన్మానించారు.

గుర్రాలగొందిలో మహారాష్ట్ర ప్రతినిధులు

చిన్నకోడూరు, జనవరి 5: చిన్నకోడూరు మండలం గుర్రాలగొంది గ్రామాన్ని శుక్రవారం మహారాష్ట్ర తెలంగాణ జాగృతి అధ్యక్షుడు సులిగే శ్రీనివాస్, అతని తమ్ముడు సులుగే వేణుగోపాల్ సందర్శించారు. బంధువుల ఇంటికి వచ్చిన సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి సంతృప్తి వ్యక్తంచేశారు. వారివెంట సర్పంచ్ ఆంజనేయులు ఉన్నారు.



గుర్రాలగొందిలో శ్రీనివాస్, వేణుగోపాల్

వణికించే చలిలోనూ...విధుల్లోకి

» కాలానికి తగినట్లు జాగ్రత్తలు పాటిస్తూ పట్టణాన్ని సుందరంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులు

సిద్దిపేట మునిసిపాలిటీ, జనవరి 5: పట్టణమంతా దుప్పటి కప్పి నిద్రపోతున్న వేళ, నిశి రాత్రిలో పనిచేసే శ్రామికులు వారు. ఒకవైపు ఎముకలు కొరికే చలిలోనూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచే కర్తవ్య దీక్షతో ముందుకు వెళ్లే సైనికులు మున్సిపల్ కార్మికులు. తీవ్రమైన చలి వణికిస్తున్నాన రోజూ ఉదయం, సాయంత్రం షిప్టు పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నారు. సిద్దిపేట మునిసిపాలిటీ జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో పోటీ పడుతుండడంతో పట్టణాన్ని సుందరంగా ఉంచాల్సిన బాధ్యత వారిపై మరింత ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో చలి నుండి తమను తాము రక్షించుకుంటు విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య సిబ్బందిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

సిద్దిపేట మునిసిపాలిటీలో శానిటేషన్ విభాగంలో మొత్తం 237మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరిలో 150మంది ఉదయం, 87మంది సాయంత్రం షిప్టులో పనిచేస్తున్నారు. ఇందులో మహిళా కార్మికుల విధి ప్రధానంగా రోడ్లను ఊడ్చడం. పురుషులది మురుగు కాలువను శుభ్రంచేయడం. దీని కోసం వారు ఇప్పటికే మునిసిపల్ అధికారులు అందించిన రక్షణ దుస్తులను ధరించి విధులను నిర్వర్తిస్తున్నారు.



మూతికి మాస్కులు కట్టుకుని తెల్లవారుజామున రోడ్లను ఊడుస్తున్న మహిళా కార్మికులు

చలి కాలంలో రోడ్లను ఊడ్చేటప్పుడు వచ్చే దుమ్ము, దూళి పీల్చడంతో శ్వాసకోస వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందువల్ల చలికాలంలో కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని రోడ్లను, మురుగు కాలువలను శభ్రంచేస్తున్నామని వాంరంటున్నారు.


ఏ కాలమైనా వృత్తిలో నిబద్ధత



పట్టణాన్ని పరిశుభ్రంగా ఉచండం కోసం మాకు ఏ కాలమైనా నిబద్ధత తప్పదు. ప్రతీ కాలానికి తగ్గట్లు మమ్మల్ని మేము మలుచుకుంటాం. చలికాలంలో కూడా తగిన రక్షణ చర్యలు తీసుకొని పట్టణాన్ని సుందరంగా ఉంచుతున్నాం.

– నర్సింలు, పారిశుధ్య కార్మికుడు

బాధ్యత ముందు చలి బలాదూర్



బాధ్యత ముందు చలి మాకేం బాధగా అనిపించదు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు తలకు, చేతులకు, కాళ్ళకు తగిన విధంగా రక్షణ దుస్తులను ధరించి విధిని పూర్తి చేస్తాం.

– కొమురయ్య, కార్మికుడు

పిచ్చికుక్కల దాడిలో 12గొర్రెల మృతి

మిరుదొడ్డి: పిచ్చి కుక్కల దాడిలో పన్నెండు గొర్రెలు మృతిచెందిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున మిరుదొడ్డి కొండాపూర్‌లో జరిగింది. గ్రామంలోని చత్తిరి మహంకాళికి చెందిన 7, చత్తిరి కొమురయ్యవి 3, జిగిరి దుర్గయ్యకు చెదిన 2గొర్రెలు మృతిచెందాయి. తెల్లవారుజామున తమ గొర్రెల కొట్టాంల వద్దకు వెళ్లి చూడగా కుక్కల దాడిలో 12గొర్రెల మృతిచెంది ఉన్నాయని బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.



కొండాపూర్‌లో మృతిచెందిన గొర్రెలు

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

» మునిసిపల్ చైర్మన్ రాజనర్సు

సిద్దిపేట మునిసిపాలిటీ, జనవరి 5: కోమటి చెరువుపై చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మునిసిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కట్టపై జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయనవెంట మునిసిపల్ కమిషనర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, డీఈ లక్ష్మణ్, మంత్రి ఓఎస్‌డీ బాల్‌రాజు, ఆర్వో వెంకటనారాయణ, ఎస్‌ఐ సత్యనారాయణ, ఏఈ రంజిత ఉన్నారు.



కోమటి చెరువుపై పనులను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ రాజనర్సు

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

» అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధి శ్రీనివాస్

సిద్దిపేట టౌన్, జనవరి 5: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం ప్రతిభ డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్యప్రకాష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

'పెద్దలింగారెడ్డిపల్లిలో సీసీ కెమెరాలు బిగిస్తాం'

సిద్దిపేట రూరల్, జనవరి 5: మండలంలోని పెద్దలింగారెడ్డిపల్లిలో సీసీ కెమెరాలను బిగిస్తామని సిద్దిపేట రురల్ సీఐ సైదులు తెలిపారు. శుక్రవారం పెద్దలింగారెడ్డిపల్లిలో 'నేను సైతం' కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. గ్రామంలో నిఘా పటిష్ఠతకు యువకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ, యువకులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు



పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ మంజుల

సిద్దిపేట అర్బన్, జనవరి 5: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి సోకిన లక్షణాలు కనబడితే పశువులను వెంటనే ఆసుపత్రికి తీసుకువచ్చి టీకాలు వేయించుకోవాలని పశు వైద్యాధికారి మంజుల సూచించారు. శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్‌లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

మల్లన్న సన్నిధిలో కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ ఆనంద్

కొమురవెల్లి: కొమురవెల్లి మల్లన్నను కాళేశ్వరం ప్రాజెక్టు ఈఈ ఆనంద్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మల్లన్నను దర్శించుకుంటున్న ఈఈ ఆనంద్

ఎండు గంజాయిని తరలిస్తున్న మూడు వాహనాలు సీజ్

నారాయణఖేడ్, జనవరి 5: నారాయణఖేడ్ ప్రాంతంలో శుక్రవారం దొంగ చాటుగా ఎండుగాంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురిని పట్టుకొని, మూడు వాహనాలను సీజ్ చేసినట్లు నారాయణఖేడ్ పోలీసులు తెలిపారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

'రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్'కు శృతి ఎంపిక



కోహెడ, జనవరి 5: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కోహెడ మండలం శనిగరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కడవ శృతి(7వ తరగతి) ఎంపికైందని హెచ్ఎం మధుసూదన్‌రెడ్డి, పీఈటీ పుష్పలత తెలిపారు. జిల్లాలో ఈ నెల 4న జరిగిన అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెంలో శృతి ప్రథమ, 300 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. కాగా 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ఈ బాలిక ఎంపికైందని వారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు శృతిని అభినందించారు.

'అథ్లెటిక్స్'లో మానస ప్రతిభ



మానసను అభినందిస్తున్న కరస్పాండెంట్ నర్సింలు

జగదేవ్‌పూర్, జనవరి 5: సిద్దిపేటలో గురువారం జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో మండల కేంద్రం జగదేవ్‌పూర్‌లోని ఎస్వీఎన్ పాఠశాల విద్యార్థిని మానస(5వ తరగతి) ప్రతిభను కనబర్చింది. వంద మీటర్ల పరుగు పందెంలో మానస జిల్లా స్థాయిలో మూడో స్థానం దక్కించుకున్నది. మానసను స్కూల్ కరస్పాండెంట్ నర్సింలు అభినందించారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా

సంగారెడ్డి అర్బన్, జనవరి 5: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా ఎంవీ యాక్టును సవరించి రాజ్యసభలో బిల్లు ప్రవేశపెట్టినందుకు నిరసనగా శుక్రవారం ఆర్టీసీ కార్మికులు డీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. టీఎంయూ రీజినల్ చైర్మన్ పీఎస్ నారాయణ మాట్లాడుతూ యాజమాన్యం మొండివైఖరి నశించాలని డిమాండ్ చేశారు. యాక్టు సవరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన జీతభత్యాల సవరణపై యాజమాన్యం స్పందించకపోతే దీర్ఘకాలిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నవాజ్, కార్యదర్శి క్రిష్ణారెడ్డి, అడ్వైజర్ అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్బాల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

'హరితహారం'లో జిల్లా నంబర్ వన్

- హరితహారం ప్రాజెక్ట్ మానిటరింగ్ బృందం కితాబు
- కాన్గల్ గ్రామంలో పర్యటించిన బృందం సభ్యులు
- క్షేత్ర స్థాయిలో మొక్కలు, ఈత వనం పరిశీలన

తొగుట, జనవరి 5: రాష్ట్రంలో మూడు సంవత్సరాలుగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పటికీ సిద్దిపేట జిల్లానే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని తెలంగాణ హరితహారం ప్రాజెక్ట్ మానిటరింగ్ బృందం, డీఎఫ్‌వో సత్యనారాయణ కితాబిచ్చారు. తొగుట మండలం కాన్గల్ గ్రామంలో శుక్రవారం ఆ బృందం సభ్యులు పర్యటించి క్షేత్రస్థాయిలో నాటిన హరితహారం మొక్కలు, ఈత వనాన్ని పరిశీలించారు. గ్రామంలో ఈత వనం పెంపకంపై గౌడ సొసైటీ సభ్యులు ఆసక్తి చూపించడాన్ని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ హరితహారం ఐదేళ్ల ప్రోగ్రామన్నారు. గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటి? సక్సెస్ ఎంత? అనే అంశాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రాజెక్టు మానిటరింగ్ కమిటీని వేసిందని వారు పేర్కొన్నారు. అందులో సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ భాగస్వామ్యంతో వివిధ జిల్లాల్లో హరితహారం కింద చేపట్టిన కార్యక్రమాన్ని మానిటరింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఎక్కడైనా బెస్టు ప్రాక్టీస్ చేశారో దాన్ని డాక్యుమెంటేషన్ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. హరితహారం కార్యక్రమం సిద్దిపేట జిల్లాలో ఏవిధంగా సక్సెస్ జరిగిందో అధ్యయనం చేసుకుని రాబోయే రెండేళ్లలో మిగతా జిల్లాల్లో ఎలా ఇంప్లిమెంటేషన్ చేయాలో ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వనున్నట్లు ఆ బృందం పేర్కొంది. జరుతుందన్నారు. ఈ బృందంలో సభ్యులుగా రాజీవ్ చారి, శిరీజ, సిద్దిపేట ఎంపీడీవో సమ్మిరెడ్డి, తొగుట ఎంపీడీవో రాజిరెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ సురేందర్, ఏపీవో కిషన్‌రాజ్ ఉన్నారు.

సిద్దిపేటలో

సిద్దిపేట రూరల్, జనవరి 5 : సిద్దిపేట మండలంలో హరితహారం పథకం అమలు భేష్ అని ప్రాజెక్ట్ మానిటరింగ్ కమిటీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నసి బృందం పేర్కొంది. శుక్రవారం తడ్కపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో ఆ బృందం పర్యటించింది. హరితహారంనాటిన మొక్కలు, సంరక్షించే విధానం, అధికారులు తీసుకునే చర్యలు పరిశీలించారు. తడ్కపల్లిలో మల్బరీ పంటను, లింగారెడ్డిపల్లిలో చెరువు కట్టపై ఈత మొక్కలను పరిశీలించారు. జిల్లా డీఆర్‌డీవో పీడీ స్వామిగౌడ్‌ను జిల్లా సమాచారం అడిగి తెలుసుకున్నారు. బృందం సభ్యులు సత్యనారాయణ, రాజేశ్, సురేందర్ రెడ్డి, ఎంపీడీఓ సమ్మిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



కాన్గల్‌లో ఈత వనాన్ని పరిశీలిస్తున్న తెలంగాణ హరితహారం మానిటరింగ్ బృందం

'స్వచ్ఛత'కు సిద్దిపేట సన్నద్ధం

- 'స్వచ్ఛ సర్వేక్షణ్'కు జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు పోటీ
- సిద్దిపేట పైనే ఆశలు
- గత ఏడాది జిల్లాకు 45వ స్థానం
- 'స్వచ్ఛత'పై పరిశీలనకు రానున్న కేంద్ర బృందం





పట్టణంలోని పలు గోడలకు అందంగా వేసిన చిత్రాలు, ఇంటింటా చెత్తను సేకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

సిద్దిపేట, జనవరి 5: స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం కింద జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు పోటీ పడుతున్నాయి. గత ఏడాది 45వ స్థానంలో నిలిచిన సిద్దిపేట మున్సిపాలిటీ ఈసారి ప్రథమ స్థానంలో నిలిచేందుకు సన్నద్ధమవుతోంది. మిగిలిన మూడు పురపాలికలు మొదటిసారిగా పోటీలో పాల్గొంటూ 'స్వచ్ఛత' సాధనకు ముందడుగేస్తున్నాయి. ఇందుకోసం త్వరలో కేంద్ర బృందాలు మున్సిపాలిటీలను పరిశీలించి ర్యాంకులు ఇవ్వనున్నాయి.

గతంలో లక్ష జనాభాకు పైగా ఉన్న మునిసిపాలిటీలకే స్వచ్ఛ సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేశారు. ఈసారి అన్ని మునిసిపాలిటీలకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. గత ఏడాది ఈ పథకం కింద 441 మున్సిపాలిటీలు పోటీ పడితే అందులో సిద్దిపేట 45వ స్థానం దక్కించుకున్నది. 2018లో దేశంలోని మొత్తం 4041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనున్నది. తెలంగాణలో 73 పురపాలికలుండగా అందులో సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మున్సిపాలిటీలు స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో ఉన్నాయి.

కేంద్ర బృందం పరిశీలించే అంశాలు

స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో మొత్తం 15 అంశాలను తీసుకొని మార్కులను వేస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4 వేల మార్కులు కేటాయించారు. పారిశుధ్యం, ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ, చెత్త సేకరణ వాహనాలకు ట్రాకింగ్ విధానం, బాగా పనిచేసే ట్రాక్టర్ డ్రైవర్లను గుర్తించి సత్కరించడం, తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారీ, పొడి చెత్త వినియోగంతీరు, పారిశుధ్య నిర్వహణ తదితర 42 అంశాలపై మున్సిపాలిటీ ఇచ్చే రికార్డుల ఆధారంగా 1400 మార్కులు కేటాయిస్తారు. పబ్లిక్ టాయిలెట్ల వినియోగం, బస్టాండ్లు, మార్కెట్లు, కాలనీల్లో పౌర సేవలకు, వారి అభిప్రాయాలకు 1200 మార్కులు, స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్, ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం తీరు, సిటిజన్ ఫీడ్ బ్యాక్ మొదలగు వాటికి 1400 మార్కులు వేస్తారు. పురపాలికల్లో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా? వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా? చెత్త నుంచి కంపోస్టు ఎరువు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా? పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మలమూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధీకరణ, పెట్రోల్ పంపుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలను ఈ బృందం సభ్యులు పరిగణలోకి తీసుకుంటారు.

సిద్దిపేటలో

సిద్దిపేట మునిసిపాలిటీ పరిధిలో కొన్నేళ్ల నుంచే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్నారు. మందపల్లిలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారు చేయిస్తున్నారు. స్థానిక వేములవాడ కమాన్ వద్దనున్న కేంద్రంలో పొడి చెత్తను వేరు చేసి ఐటీసీకి విక్రయిస్తున్నారు. ఆ ఆదాయాన్ని పారిశుధ్య నిర్వహణ కార్మికులకు అందిస్తున్నారు. పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చిన్న చిన్న టీకొట్ల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయించారు. పబ్లిక్ టాయిలెట్ల వద్ద సురేశ్‌రైనా డిస్‌ప్లే ఫ్లెక్సీలు నెలకొల్పారు. కళాజాతాల ద్వారా ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇలా స్వచ్ఛత పోటీలో భాగంగా సిద్దిపేటలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసారి పదో ర్యాంక్ లోపల ఉండాలన్న లక్ష్యంతో పనులు చేస్తున్నారు.

యాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా సాంకేతికతకు మార్కులు కేటాయించబడ్డాయి. దీనికోసం రూపొందించబడిన స్వచ్ఛత మైహూ యాప్ ద్వారా ప్రజలు పురపాలక సంఘానికి సంబంధించిన ఫిర్యాదులను అందించాలి. దీన్ని ప్రజలు ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే అన్ని మార్కులు మునిసిపాలిటీకి వస్తాయి.

గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్‌ల్లో

గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ మునిసిపాలిటీల పరిధిలో కొద్ది నెలల నుంచి పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తడి, పొడి చెత్త సేకరణకు బుట్టలు పంపిణీ చేశారు. వార్డుల వారీ సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. తడి, పొడి చెత్త సేకరిస్తున్నారు.

ప్రజలు సహకరించాలి

–శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్



పట్టణంలో పారిశుధ్య నిర్వహణ మున్సిపాలిటీ వారి పనిగా భావించకుండా ప్రజలు సహకరించినపుడే మంచి ఫలితాలొస్తాయి. బహిరంగ మలమూత్ర విసర్జన జరుగకుండా చూడటం అందరి బాధ్యత. తడి, పొడి చెత్త సేకరణ సజావుగా సాగితే ప్రజారోగ్యం బాగుంటుంది. అందరినీ చైతన్యవంతం చేసేందుకు మున్సిపల్ సిబ్బంది చేస్తున్న కృషిని ప్రజలు ప్రోత్సహించాలి.



సులభ్ కాంప్లెక్స్ ఎదుట ఏర్పాటు చేసిన క్రికెటర్ సురేశ్‌రైనా ఫ్లెక్సీ

నల్లపోచమ్మ చెరువును మింగేస్తున్నారు

- కొండ(నల్ల)పోచమ్మా... ఇదేమి చిత్రం తల్లీ
- చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ వెంచర్?
- నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న 'మట్టి' పనులు
- దారికోసం దర్జాగా ఏనెకట్ట కోత
- నాగపురి చెరువుకు నీటిమళ్లింపు కాలువ పూడ్చివేత!
- నిద్ర'మత్తు'లో అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు, గ్రామస్థులు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

చేర్యాల జనవరి 5: మిషన్‌కాకతీయ పేరిట ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ చేస్తుండటంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మల్లన్న సాగర్‌కు అనుసంధానంగా కొండపోచమ్మ రిజర్వా యర్ నిర్మాణాలు చేపట్టింది. ఇదే అదునుగా భావించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరిట కొండపోచమ్మ ఆలయ సాక్షిగా ఏకంగా నల్లపోచమ్మచెరువును మింగేయాలని చూస్తు న్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ లే-అవుట్ లకు చర్యలు తీసుకుంటుండటం కలకలం రేపుతోంది. ఇప్పటికే చెరువుశిఖం భూములు అన్యాక్రాంతానికి గురయ్యాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల సంచలనం రేపిన ఇదే చెరువు సమీపంలో కొమురవెల్లి మండలం పోసాన్‌పల్లి వాసుల భూవివాదం సమసిపోకముందే తాజాగా చెరువు ఉనికి ప్రశార్థకంగా మార్చే అక్రమ వెంచర్‌కు ఒడిగట్టారు. పలువురు స్థానిక నాయకులు సైతం అక్రమార్కు లకు అండగా నిలిచి దగ్గరుండి పనులు చేయిస్తుండటం వెనుక అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

చేర్యాల మండలం నాగపురి శివారులో నల్లపోచమ్మ ఆలయం ఉంది. ఆ ఆలయం పక్కనే సర్వేనెం.831లో సుమారు 23 ఎకరాల విస్తీర్ణంలో నల్లపోచమ్మ ఆలయం ఉంది. ఎదురుగా జగదేవ్‌పూర్ మండలం తిగుల్ నర్సాపూర్ పరిధిలో కొండపోచమ్మ ఆలయం ఉంది. ప్రసిద్ధిగాంచిన కొమురవెల్లి మల్లికార్జునస్వామి ని దర్శించుకున్న భక్తులు విధిగా నల్లపోచమ్మ, కొండపోచమ్మలను దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. భక్తులు ఆలయ పరిసరాలలో బసచేసి ఆనందోత్సాహాల నడుమ మద్యం, మాంసాలతో విందు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడి భూములపై రియల్‌ఎస్టేట్ వ్యాపారుల కన్నుపడింది. చుట్టుపక్కల వెంచర్లు చేయడంతో విపరీతంగా ధరలుపెరిగాయి. ఏకంగా ఎకరాకు రూ.కోటికి పైగా పలుకుతుం ది. కాస్తస్థలం దొరికినా అదేచాలనుకుని జెండాలు పాతేస్తున్నారు. తమ పలుకుబడిని ఉపయోగిస్తూ కుదిరితే కబ్జా దర్జాగా చేసేస్తున్నారు. ఈ విషయమై కొన్నేళ్లుగా భూతగాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా చెరువు


చెరువు హద్దు రాయికి చేరువలో మొరంతో నింపిన దృశ్యం


చెరువు నీటికన్నా ఎత్తుస్థాయిలో మొరంతో చదును చేసిన దృశ్యం

హద్దురాయికి ఆనుకుని ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న పట్టాభూమిలో అక్రమవెంచర్ కోసం రెండురోజులుగా చర్యలు చేపట్టారు. భూమిని చెరువునీటి మట్టంకన్నా ఎత్తుగా మట్టితో నింపి చదునుచేస్తున్నారు. ఇందుకు చెరువు కిందిభాగంలోని ఏనెకట్టను తెంపి మట్టి, మొరంను వినియోగించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టాపొందిన సదరు వ్యక్తులు వ్యవసాయానికి పంటలు సాగు చేసుకోవాలే తప్ప ఇతరులెవరికీ విక్రయించకూడదని, ఎటువంటి నిర్మాణాలు చేయవద్దని ప్రభుత్వ నిబంధన ఉన్నది. కానీ అవేమి పట్టించుకోకుండానే దర్జాగా తమపని కొనసాగిస్తుండటంతో చెరువుఉనికి కోల్పోనుంది. కాగా ఈ నల్లపోచమ్మ చెరువు నిండితేనే నాగపురి గ్రామచెరువుకు నీరు వస్తుంది. అక్రమ వెంచర్‌కు అడ్డంకిగా నిలుస్తుండటంతో మళ్లింపు కాలువను రాళ్లు, రప్పలు, మట్టితో పూడ్చి నామరూపాల్లేకుండా కప్పిపుచ్చారు. దీంతో ఆయకట్టు రైతులు, నాగపురి గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలను ప్రతి చెరువుకు మళ్లించి సాగు కష్టాలు తీర్చుతామని పాలకులు చెబుతున్న క్రమంలో రానున్న రోజులలో చెరువు నిండితే అక్రమ వెంచర్ కారణంగా నీరు బయటకుపోలేక తెగే ప్రమాదం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతరభూమిగా మార్చాలనుకుంటే ప్రభుత్వ నిబంధనల మేరకు మార్పిడి చేసుకోవడంతో పాటు ఇతరత్రా అనుమతులు పొందాలి. కానీ అది ఎఫ్‌టీఎల్ పరిధిలో లేని భూములకు వర్తిస్తుంది. అంతేకాకుండా పట్టా భూమిలో ఉన్నా ఏనెలు తొలవడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండాలి. ఈవిషయమై సదరు నిర్వహకులు ప్రభుత్వ అనుమతులేవీ పొందకుండానే తతంగాన్ని నడిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఈవిషయమై జిల్లా అధికారులు స్పందించి అక్రమ లే-అవుట్ లపై చర్యలు తీసుకునినల్లపోచమ్మ చెరువు పరిరక్షించి న్యాయం చేయాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.


దుబ్బాకలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న స్వచ్ఛసర్వేక్షణ్ బృందం

దుబ్బాకను సందర్శించిన స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం

దుబ్బాక, జనవరి 5: స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా శుక్రవారం దుబ్బాక నగర పంచాయతీని స్వచ్ఛ సర్వేక్షణ్ ఢిల్లీ బృందం సభ్యులు ప్రశాంత్, రాజశేఖర్, వెంకటేష్ పరిశీలించారు. ఈసందర్భంగా దుబ్బాకలోని మురికి కాలువలను, రోడ్లను చెత్త నిర్వహణ, అభివృద్ధిపై సర్వే చేశామన్నారు. నివేదికను అధికారులను అందజేస్తామన్నారు. ఆయన వెంట నగరపంచాయతీ కమీషనర్ నర్సయ్య, శానిటేషన్ అధికారి షాదుల్లా ఉన్నారు.

నిరంతర విద్యుత్ కాంగ్రెస్ పుణ్యమే

- అయినా అన్నదాతల ఆత్మహత్యలు ఆగడం లేదు
- హైటెన్షన్ విద్యుత్ టవర్లతో రైతులకు నష్టం
- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

సంగారెడ్డి రూరల్, జనవరి 5 : రైతులకు 24 గంటలు కరెంటు అందిస్తున్నామని సీఎం కేసీఆర్ చంకలు చరుస్తున్నారని, నిరంతర విద్యుత్తు అందించడం కాంగ్రెస్ పుణ్యమేనని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏఐసీసీ నాయకులు వి.హనుమంతరావు అన్నారు. సంగారెడ్డిలోని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నివాసం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఇంకా ఆగడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధితోనే ప్రస్తుతం 24 గంటలు నిరంతర కరెంటు ఇచ్చేందుకు మార్గం సుగుమమైందన్న విషయాన్ని మరిచి అంతా తాను చేసిన ఘనతే అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు నిరంతరం కరెంటు ఇవ్వడం మంచిదే కానీ వారికి సాగుకు నీళ్లెలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. పొలాల్లో నుంచి హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు వెళితే కేంద్ర పవర్ కార్పొరేషన్ రైతులకు రూ.2.50 లక్షల నుంచి రూ.4.50 లక్షలు వరకు పరిహారం ఇవ్వాలని ఆదేశాలు ఉన్నా వాటిని ఎక్కడా అమలు చేయకుండా నామమాత్రంగా పరిహారం చెల్లించి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. విద్యుత్ స్తంభాలు వేసిన ప్రాంతాల్లో పంటలు కూడా పండవని, దీని కారణంగా రైతులకు రుణాలు కూడా ఇచ్చేందుకు బ్యాంకర్లు నిరాకరిస్తారన్నారు. రైతులకు పరిహారం చెల్లించకుండా ప్రభుత్వం మోసగించిందని, ఈ నెల 8వ తేదిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర పవర్ మంత్రి, కమిషనర్‌లను కలిసి సీఎం కేసీఆర్ రైతులను మోసం చేస్తున్న తీరును వివరిస్తామన్నారు

డయాలసిస్ సెంటర్‌కు మరో వరం

- మంత్రి హరీశ్ చొరవతో మరో ఐదు యూనిట్లు
- సిద్దిపేట డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన డయాలసిస్ సెంటర్ రాష్ట్ర ఇన్‌చార్జి అశోక్

సిద్దిపేట కల్చరల్, జనవరి 5 : సిద్దిపేటలోని డయాలసిస్ కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్, డయాలసిస్ సెంటర్ రాష్ట్ర ఇన్‌చార్జి డాక్టర్‌అశోక్ సందర్శించారు. డయాలసిస్ కేంద్రంలోని ఐసీయూ, బ్లడ్ కంపౌండ్స్ సెంటర్లను ఆయన పరిశీలించారు.హరీశ్‌రావు కృషితో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా సిద్దిపేటలో డయాలసిస్ సెంటర్, ఐసీయూలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇపుడున్న యూనిట్స్ సరిపోనందున మంత్రి ఆదేశాల మేరకు డయాలసిస్ సెంటర్‌లో మరో 5 యూనిట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఐదు యూనిట్స్ కోసం స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. త్వరలోనే 5 యూనిట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్ని వసతులు ఉన్న ఆసుపత్రిలో ప్రజలకు మంచి వైద్య సేవలు అందించి సిద్దిపేటను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలన్నారు. కార్యక్రమంలో మంత్రి ఓఎస్‌డీ బాల్ రాజు, సూపరెంటెండెంట్ డా.నర్సింహ, డా.క్రాంతి తదితరులు ఉన్నారు.


డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ అశోక్, పక్కన మంత్రి ఓఎస్‌డీ బాలరాజు

చేర్యాల ప్రభుత్వాసుపత్రిలో ప్రారంభమైన ప్రసవాలు


బాలింతకు కేసీఆర్ కిట్ అందజేస్తున్న వైద్యురాలు అరుణనాయుడు, సిబ్బంది

చేర్యాల టౌన్ జనవరి5: చేర్యాల ప్రభుత్వాసుపత్రి లో శుక్రవారం ప్రసూతి ఆపరేషన్లు ప్రారం భమయ్యాయి. ఈసందర్భంగా గైనకాలిజిస్ట్ అరుణనాయుడు నలుగురు మహిళలకు ఆపరేషన్లు చేయగా పండంటి బిడ్డలు పురుడుపోసుకున్నారు. ఇకనుంచి రెగ్యులర్‌గా ఆస్పత్రిలో ఆపరేషన్లు జరుపుతామని అరుణనాయుడు తెలిపారు. ఆస్పత్రిలో కొన్నినెలలుగా ప్రసూతులు నిలిచిపోయిన విషయమై 'ఆంధ్రజ్యోతి' లో ప్రత్యేక కథనం ప్రచురితమైన నేపథ్యంలో మంత్రి హరీశ్‌రావు స్పందించి వైద్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించడంతో ప్రత్యేక వైద్యురాలి నియామకంతో ఆపరేషన్లు ప్రారంభమయ్యాయి. వైద్యులు కేసీఆర్ కిట్లు అందజేశారు. సంజీవ్, స్టాఫ్‌నర్స్ అనిత, హెచ్‌వీ భాగ్యలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ రమణ, సిబ్బంది పాల్గొన్నారు. ఎంతోమంది ఆడపడుచుల ప్రసవ ఇక్కట్లు తీర్చడానికి పాటుపడిన మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలపగా, 'ఆంధ్రజ్యోతి'ని స్థానికులు అభినందించారు.

హలో ఆంధ్రజ్యోతి
ప్రకటనలు ఇచ్చేందుకు సంప్రదించండి
9985410904, 738671292
చందాదారుడిగా చేరేందుకు,
పత్రిక పంపిణీలో ఇబ్బందులపై
9948464409, 9985425475

మీ ప్రాంత సమస్యలను,
మీరు చూసిన విశేషాలను
మా విలేకరులకు
చెప్పేందుకు కాల్ చేయండి.
లేదా సమాచారాన్ని ఈ
నంబర్లకు వాట్సప్ చేయండి

కొమురవెల్లి రూరల్	9494614434
దుబ్బాక	9885890050
మిరుదొడ్డి	9177858036
తొగుట	9866165607
చేర్యాల	9951753043
చేర్యాల టౌన్	9490455655
చిన్నకోడూర్	9704962622
నంగునూర్	9989149406

జనంలోకి వెళ్తే పొన్నాల చేసిన అభివృద్ధి తెలుస్తుంది

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి కాంగ్రెస్ నాయకుల చురక



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చేర్యాల: కారులో తిరగకుండా జనంలోకి వెళ్తే మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేసిన అభివృద్ధి తెలుస్తుందని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ముస్త్యాల కిష్టయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి వకుళాభరణం నర్సయ్యపంతులు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి సూచించారు. శుక్రవారం చేర్యాలలో మండలాధ్యక్షుడు కొమ్ము రవి ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గోదావరి జలాలను కరువు ప్రాంతానికి రప్పించిన ఘనత పొన్నాలదేనన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గుర్తించాలన్నారు. నియోజకవర్గంలో నియంత పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి పొన్నాలను విమర్శించే స్థాయిలేదన్నారు. సమావేశంలో బీసీ సెల్ మండలాధ్యక్షుడు ఆది శ్రీనివాస్, నాయకులు ఎండి.కీజర్, ముస్త్యాల యాదగిరి, కూరపాటి మదుసూధన్, కాటం శ్రీనివాస్, పోరండ్ల కృష్ణమూర్తి, సుంకరి శ్రీధర్, తాటికొండ రాములు, గుడ్ల చంద్రం, తాటికొండ వేణు పాల్గొన్నారు.

మల్లికార్జునుడి ఆలయంలో హుండీ లెక్కింపు

దుబ్బాక, జనవరి 5: దుబ్బాక రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయ హుండీని శుక్రవారం ఆలయ అధికారులు లెక్కించారు. హుండీ ఆదాయం రెండు లక్షల 10వేల 476 రూపాయాలు వచ్చినట్లు జిల్లా ఆలయ ధర్మదాయ శాఖ పర్యవేక్షణాధికారి శివరాజం తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండారు రామచంద్రం, ఈవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీటీసీ ఎన్నికకు నేడే నామినేషన్ల ఉపసంహరణ

చేర్యాల: ఆకునూరు ఎంపీటీసీ–1 ఉపఎన్నిక నిర్వహణలో భాగంగా నామినేషన్లు ఉపసంహరణకు నేటితో గడువు ముగియనుంది. ఏకగ్రీవమా, పోటీనా అన్న విషయం మరి కొన్ని గంటల్లో తేలనుంది. సిట్టింగ్ స్థానంలో దివంగత ఎంపీటీసీ బాలమల్లు భార్యను ఏకగ్రీవం చేయాలని టీఆర్ఎస్ యత్నిస్తున్నది. నామినేషన్ల ఉపసంహరణకు రెండు, మూడు రోజులుగా బుజ్జగింపుల పర్వం కొనసాగిస్తున్నా ఇతర పార్టీల నాయకులు, అభ్యర్థులు నిరాకరిస్తుండడంతో ఉత్కంఠ నెలకొంది. దీంతో టీఆర్ఎస్ ఎటువంటి పరిణామాలు ఎదుర్కొంటుందోనని చర్చించుకుంటున్నారు. ఇదిలాఉండగా ఏడాదికాలం వ్యవధి ఉండగా, ఎన్నికల కోడ్‌తో కొన్ని నెలల ముందే ఆపద్ధర్మంగా నిలవనుండడంతో ఎందుకు వచ్చిన తంటా అని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

ఉప సర్పంచ్ కుటుంబానికి ఆర్థిక సాయం

- తౌట అశోక్ కుటుంబానికి రూ.10వేలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి
- అన్ని విధాల ఆదుకుంటామని భరోసా



అశోక్ కుటుంబ సభ్యులకు ఆర్థికసహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

చేర్యాల, జనవరి 5: చేర్యాల మండలం వేచరేణి ఉపసర్పంచ్ తౌట అశోక్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన మృతిపై మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సంతాపం వ్యక్తంచేస్తూ శుక్రవారం అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారిని ఓదార్చి రూ.10వేలు నగదు అందించి ఉదారతను చాటుకున్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయనవెంట సర్పంచ్ తాళ్లపల్లి జ్యోతివెంకటేశ్, బింగి కనకయ్య, బీజేపీ నాయకులు అంకుగారి శశిధర్‌రెడ్డి, పోతుగంటి రాందాస్, బూరుగు సురేశ్, మంజ మల్లేశం, పచ్చిమడ్ల పెంటయ్య, ఆకుల శివయ్య, భిక్షపతి, సద్గుణచారి, ఆకుల కృష్ణ ఉన్నారు.

సామాజిక శక్తులకు రక్షణ కరువు

- టీమాస్ ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రసాద్

చేర్యాల, జనవరి 5: రాష్ట్రంలో దళితులు, సామాజిక శక్తులకు రక్షణలేకుండా పోయిందని టీ–మాస్‌ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రసాద్ అన్నారు. శుక్రవారం చేర్యాలలో సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు దళితులపై దాడులు పెరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం తగదన్నారు. సమావేశంలో నవజీవన్, గుంటిపల్లి నర్సింహులు, పర్వతం కొమురయ్య, బండ్ల సూర్యం, దూడం వెంకన్న, పచ్చిమడ్ల వెంకటయ్య, బడేమియా, సలీం, ముస్త్యాల ప్రభాకర్, ఎన్.కనకయ్య, గొర్రె శ్రీనివాస్, వెంకట్‌మావో, శశిధర్, మల్కని ఎల్లయ్య, రాళ్లబండి నాగరాజు, దానంపల్లి వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తిరుమలకాంతికృష్ణ

చేర్యాల, జనవరి 5: చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను, కళాశాల స్థల దాత గుళ్లపల్లి తిరుమల యాదగిరిరావు కుమారుడు గుళ్లపల్లి తిరుమలకాంతికృష్ణ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయనను ప్రిన్సిపాల్ సర్వేశ్వర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శ్రీధర్, ఎన్.శ్యాంసుందర్, బి.విద్యాసాగర్‌రావు, ఆర్.శ్రీనివాస్, జి.రవి, ఎల్.పరశురాములు, స్వప్న, ఆదిలక్ష్మి, సుస్మిత, సంతోషి పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై గౌడ సంఘం హర్షం

- మెదక్ ఎంపీ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన భూంపల్లి సంఘం నాయకులు

మిరుదొడ్డి, జనవరి 5: మిరుదొడ్డి మండలం భూంపల్లి రేణుకాదేవి ఆలయం, భూంపల్లి గౌడ కమ్యూనిటీ హాల్‌కు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ.5లక్షల నిధులను మంజూరు చేయడంపై శుక్రవారం గౌడ సంఘం అధ్యక్షుడు పాపని సంఘాగౌడ్, నాయకులు బొమ్మనారాగౌడ్, బలిశెట్టి రాజాగౌడ్, అబ్బుల బాలాగౌడ్, పాపని నారాగౌడ్, దొమకొండ యాదాగౌడ్, పాపని యాదగిరిగౌడ్, బొమ్మ రమేష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తాము కోరిన వెంటనే నిధులను మంజూరు చేయించిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.



భూంపల్లిలో హర్షం ప్రకటిస్తున్న గౌడ సంఘం నాయకులు

'విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి'

చేర్యాల, జనవరి 5: విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి బూరుగు సురేశ్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ ఆధ్వర్యంలో చేర్యాలలో నిర్వహించిన యువజన క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వివేకానందుడి ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వడ్లకొండ సంజీవులు, నవీన్, శివ, చింటు, హరీశ్, సాయి, మణి, అభిలాష్ పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలి

చేర్యాల, జనవరి 5: బహిరంగ మలవిసర్జన రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన వ్యక్తిగత మరుగుదొడ్లను సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల సర్పంచ్ ముస్త్యాల అరుణబాల్‌నర్సయ్య కోరారు. చేర్యాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన బిల్లులను శుక్రవారం ఆమె అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, టీఆర్ఎస్వీ నాయకుడు అవుశర్ల కిషోర్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు బిల్లులను అందజేస్తున్న చేర్యాల సర్పంచ్ ముస్త్యాల అరుణబాలనర్సయ్య

జ్యోతిని సన్మానించిన దుబ్బాక పీఈటీలు

దుబ్బాక, జనవరి 5: దుబ్బాక ధర్మాజీపేట వార్డులోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతిని శుక్రవారం ప్రజాపరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ వెల్పుల గౌతమిహేష్, ఎంఈవో వెంకటయ్య, ఎంపీడీవో లక్ష్మన్‌రావు, మండల పీఈటీలు సన్మానించారు. కాగా, ఉపాధ్యాయురాలు జ్యోతి కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో పీడీ సౌందర్య, పీఈటీలు నవీన్‌కుమార్, నాగచందర్, రవీందర్, సుశీల, భాను, శ్రీనివాస్, మధు, భాను, జ్యోతి, శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకలో జ్యోతిని సన్మానిస్తున్న జడ్పీటీసీ గౌతమీమహేష్, పీఈటీలు

ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా రాకేశ్

చేర్యాల, జనవరి 5: ఏఐఎస్ఎఫ్ చేర్యాల మండల అధ్యక్షుడిగా గోదల రాకేశ్, ప్రధాన కార్యదర్శిగా దండు రాజు ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలోని యూనియన్ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి రామగళ్ల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారిని ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారికి నూతన కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సిద్దిపేట	9848005676
సిద్దిపేట టౌన్	9553167760
సిద్దిపేట అర్బన్	9908313416
సిద్దిపేట మున్సిపల్	9848547061
సిద్దిపేట రూరల్	9440779440
సిద్దిపేట కల్చరల్	9866864742
సిద్దిపేట క్రైం	9885755134

మహిళల్లో చైతన్యం సావిత్రీబాయి పూలే చలవే!

» జాతీయ మహిళా ఉపాధ్యాయ ఫోరం కన్వీనర్ సంయుక్త
» సావిత్రీబాయి జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినంగా ప్రకటించాలని డిమాండ్

సిద్దిపేట టౌన్, జనవరి 5: సావిత్రీబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినంగా ప్రకటించాలని జాతీయ మహిళా ఉపాధ్యాయ ఫోరం కన్వీనర్ సంయుక్త కోరారు. శుక్రవారం బాలికల జూనియర్ కళాశాలలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతి వేడుకల్లో మహిళా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సావిత్రీబాయి మహిళల్లో చైతన్యాన్ని తీసుకువచ్చి విద్యాబుద్ధులను నేర్పించిందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బి.నిర్మల అధ్యక్షత వహించగా, అధ్యక్షుడు చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, యూటీఎఫ్ కార్యదర్శులు కృష్ణ, నగేష్, విగ్నేశ్వరరెడ్డి, ప్రభావతి, వెంకటకిరణ్, సుధాకర్, శ్రీకాంత్, వెంకటేశం, రామచంద్రన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి సేవలు ఆదర్శనీయం

సిద్దిపేట రూరల్, నంగునూరు, జనవరి 5: సావిత్రీబాయి పూలే సేవలు ఆదర్శనీయమని డీఆర్డీవో పీడీ ఏగొండ స్వామిగౌడ్ అన్నారు. స్వెరోస్ ఇంటర్నేషనల్ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పుల్లూరు ప్రభుత్వ పాఠశాలలో, నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సంతోషి, ఉపాధ్యాయురాళ్లు స్వరూపరాణి, సుజాత, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్ పద్మలను సన్మానించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం రావడానికి ముందే సావిత్రీబాయి అంటరానితనం, బాల్య వివాహాల రద్దు, స్త్రీలపై పురుష ఆధిక్యానికి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలన్నారు. కార్యక్రమంలో స్వెరోస్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మంద జనార్దన్, సభ్యులు సుంచు గణేష్, సర్పంచ్ సరోజన ఆంజనేయులు, హెచ్ఎం సత్యనారాయణ రెడ్డి, రాజయ్యెల్లయ్య, విద్యా కమిటీ చైర్మన్ కవిత పాల్గొన్నారు. నంగునూరులో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలకిషన్, ఎంపీటీసీ చౌడచెర్ల జైపాల్ రెడ్డి, సంస్థ జిల్లా సెక్రెటరీ బోజు నరేష్, కృష్ణ, ప్రమోద్, ప్రశాంత్, బోజు గౌతమ్ రాజు, ఎల్లూరి గిరిబాబు, దేవులపల్లి విష్ణు, రమేష్, పాల్గొన్నారు పాల్గొన్నారు.





సదస్సులో ప్రసంగిస్తున్న సంయుక్త, పుల్లూరులో మహిళా ఉద్యోగులకు సన్మానం

రేపు పద్మశాలి సంఘం జిల్లా సమావేశం



మాట్లాడుతున్న ప్రతినిధులు

సిద్దిపేట మునిసిపాలిటీ, జనవరి 5: పద్మశాలి సమాజం సిద్దిపేట జిల్లా సమావేశాన్ని ఆదివారం సిద్దిపేటలోని మార్కండేయ ఆలయంలో ఉదయం 11గంటలకు నిర్వహిస్తామని జిల్లా కన్వీనర్ డా. సతీశ్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సమావేశానికి జిల్లాలోని పద్మశాలిలు హాజరు కావాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు గోశిక యాదగిరి, ఉపాధ్యక్షుడు బూర మల్లేశం హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో సంఘం కో కన్వీనర్ డా.డీవీ స్వామి, వంగరి శ్రీశైలం, రాంచంద్రం పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

» జిల్లా కార్యదర్శి రవి



మాట్లాడుతున్న తాటికొండ రవి

సిద్దిపేట అర్బన్, జనవరి 5: 6, 7తేదీల్లో సిద్దిపేటలోని శివానుభవ మండపంలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి తాటికొండ రవి కోరారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మహాసభలకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, అజయ్, నవీన్, శ్రీను ఉన్నారు.

ఎస్ఎస్టీ రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలి

» గొల్లకుర్మ నవ నిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నగేశ్‌యాదవ్

నంగునూరు, జనవరి 5: గొల్లకుర్మల ఎస్ఎస్టీ రిజర్వేషన్(సెమీ నోమాడిక్ ట్రైబ్స్)ను పునరుద్ధరించాలని గొల్లకుర్మ నవ నిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేశ్‌యాదవ్ కోరారు. శుక్రవారం మండలంలోని సిద్దన్నపేట, నంగునూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గొల్లకుర్మల సమావేశంలో మాట్లాడారు. గొల్లకుర్మలకు 1955–71 వరకు ఎస్ఎస్టీ కింద రిజర్వేషన్ ఉండేదన్నారు. ఎస్ఎస్టీ జాబితా నుంచి బీసీల్లో చేర్చడంతో గొల్లకుర్మలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఎస్ఎస్టీ రిజర్వేషన్ సాధనకోసం ఫిబ్రవరి 25న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభకు గొల్లకుర్మలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బెదురు తిరుపతి, వాసరి, యాదమల్లు, బొల్లు వీరయ్య, నక్రి రాజు, బాల్‌రాజు, అచ్చిన. మల్లయ్య, జాప. రాములు, గట్టయ్య, బండారి రాములు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నగేశ్‌యాదవ్

రాష్ట్ర ప్రజలకు రక్షణ కరువైంది: కాంగ్రెస్

సిద్దిపేట కల్చరల్, జనవరి 5: టీఆర్ఎస్ పాలనలో ప్రజలకు రక్షణ కరువైందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్ వర్మ విమర్శించారు. శుక్రవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఇసుక మాఫియాలో అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటున్నారని ఆరోపించారు. ఇసుక మాఫియాను అడ్డుకుంటున్న దానే నెపంతో ప్రభుత్వ ఉద్యోగిని హత్య చేయడం దారుణమన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదన్నారు. హత్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట డీసీసీ కార్యదర్శి అత్తూ ఇమామ్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు దాసరి రాజు ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రభాకర్‌వర్మ

బీజేపీ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

» వర్గీకరణ బిల్లును ఆమోదించాలని డిమాండ్

సిద్దిపేట అర్బన్, జనవరి 5: అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపడతామన్న బీజేపీ, మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకూ ఆ విషయంపై స్పందించడంలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి రోమాల బాబు అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కొనసాగుతున్న రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా శుక్రవారం సిద్దిపేటలోని బీజేపీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడారు. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలన్నారు. శాంతియుత ఉద్యమాలు చేస్తున్న మందకృష్ణను జైల్లో పెట్టడం న్యాయం కాదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ జాతీయ నాయకుడు లింగంపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్, యాదగిరి, మల్లేశం, లక్ష్మణ్, పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

టీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ

నంగునూరు, జనవరి 5: నంగునూరు మండలం నర్మేటకు చెందిన టీఆర్ఎస్వీ నాయకుడు నార్లపురం రామ్మోహన్ రూపొందించిన 2018క్యాలెండర్‌ను ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు రామ్మోహన్, మధుసూదన్, నందు, రామన్న, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.



టీఆర్ఎస్వీ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి

విద్యార్థులకు అభినందన

చిన్నకోడూర్, జనవరి 5: అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో చిన్నకోడూరు మండలం రామంచ హైస్కూలు విద్యార్థులు17 పతకాలు సాధించారు. అందులో 9బంగారు, 5వెండి, 3రజత పతకాలున్నాయి. విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు దళిత సంఘాల సన్మానం

సిద్దిపేట కల్చరల్, జనవరి 5: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి, దళిత సంఘం నాయకులు బయ్యారం రాజయ్య, బెల్లె రాములు సన్మానించారు.

శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న నాయకులు



నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

సిద్దిపేట కల్చరల్, జనవరి 5: నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్టీఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా కెమ్మసారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కురాకుల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా కెమ్మసారం శ్రీనివాస్, కోశాధికారిగా దేవరాయ సంజీవ్, కార్యనిర్వాహక అధికారులుగా నిమ్మశెట్టి శ్రీకాంత్, భగవాన్, సెక్రెటరీలుగా కెమ్మసారం రాజేందర్‌లను రాష్ట్ర అధ్యక్షుడు ఉషాకిరణ్, ప్రధాన కార్యదర్శి ఎల్లం ఎన్నుకున్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

హుస్నాబాద్

సాంకేతికతతో కేసులను ఛేదించాలి

▸▸ ఏసీపీ సందెపోగు మహేందర్

హుస్నాబాద్, జనవరి5: నేరస్తులను పట్టుకునేందుకు నూతన టెక్నాలజీ సహాయంతో ముందుకెళ్ళాలని హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ పోలీసులకు సూచించారు. శుక్రవారం ఆయన హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన పెరేడ్‌లో భాగంగా పోలీసులకు తెలంగాణ సీవోపీ టెక్నాలజీపై పలు సూచనలిచ్చారు. నేరం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి వెళ్ళి సాక్ష్యాలను సేకరించినట్లయితే కేసులను త్వరితగతిన ఛేదించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాగా ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు ఏసీపీ కార్యాలయంలోని 08721- 256888 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. సీఐ శ్రీనివాస్‌జీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులకు పరేడ్ నిర్వహిస్తున్న ఏసీపీ మహేందర్

టీఎంయూ గేట్ ధర్నా

హుస్నాబాద్‌రూరల్, జనవరి 5: ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎంయూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం హుస్నాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట టీఎంయూ కార్మిక సంఘం నాయకులు గేట్‌ధర్నా నిర్వహించారు. 1-4-2017 నుంచి కార్మికులకు రావలసిన జీతభత్యాలను సవరించాలని, నూతనంగా కేంద్ర ప్రభుత్వం ఎంవీ చట్టాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు డిపో గేట్ ఎదుట ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ పీ.కనకరాజు, అధ్యక్షుడు జీఆర్‌కె.రావు, సెక్రరేటరీ ఎం.రాములు, రీజనల్ నాయకులు బీ.ప్రభాకర్, బీ.రాములు, బీ.సాయిలు, గ్యారేజీ అధ్యక్ష, కార్యదర్శులు కేవీ.రెడ్డి, జాఫర్, కేఆర్. చందర్, కే.రాజశేఖర్, ఏ.శ్రీనివాస్, బీ.వెంకన్న, జీఎల్.నారాయణ, వీ.అంజనేయులు, జీ.రమేష్, ఎం.రాజునాయక్, కెభాగ్యలక్ష్మి, స్వప్న, ఎం పద్మ, ఎస్ ఎస్ లత, కరుణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు శనిగరం విద్యార్థి

కోహెడ, జనవరి 5: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని శనిగరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న కడవ శృతి అనే విద్యార్థిని ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు టీ.మధుసూధన్ రెడ్డి, పీఈటీ పుష్పలత తెలిపారు. జిల్లాలో ఈనెల 4వ తేదీన జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో శృతికి ప్రథమస్థానం, 300ల మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించినట్లు వారు తెలిపారు. ఈనెల 8, 9వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు శృతి ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శృతినిఅభినందించారు

మిత్రుడికి ఆర్థిక సాయం

బెజ్జంకి, జనవరి5: చిన్ననాటి నుంచి కలిసి పెరిగి ఒకే పాఠశాలలో చదువుకున్న మిత్రులు తోటి మిత్రులు ఆపద వస్తూ మేమున్నాం అంటూ ముందుకు వచ్చి తమ స్నేహబంధాన్ని చాటారు. మండల అనుబంధ గ్రామమైన పాపయ్యపల్లికి చెందిన ఉమ్మడి భాస్కరాచారి చిన్నకోడూర్ మండలం మల్లారం స్టేజీ వద్ద పదిరోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తీవ్ర గాయాలైన భాస్కరాచారిని కరీంనగర్‌లోని ఆస్పత్రిలో చేర్పించగా కోమాలోకి వెళ్లాడు. వారంరోజుల తరువాత కోమా నుంచి కోలుకున్న భాస్కరాచారికి 2000 సంవత్సరం పదోతరగతి స్నేహితులు ఆస్పత్రిలో వారి కుటుంబ సభ్యులకు రూ.29వేల ఆర్థిక సహాయాన్ని అందించి తమస్నేహాన్ని చాటుకున్నారు. ఇందులో పర్స సంతోష్, నరేందర్, వివేక్, తిరుపతి, రాము, తోటి స్నేహితులున్నారు.

భూమి పూజ

కోహెడ, జనవరి 5: మండలంలోని పరివేద గ్రామంలో శుక్రవారం వైకుంఠ ధామానికి ఎంపీడీవో సీహెచ్.శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠధామాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర కేతవ్వఉప్పలయ్య, కార్యదర్శి, వార్డుసభ్యులు తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోహెడ, జనవరి 5: కోహెడ ఉన్నత పాఠశాలలో టీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. టీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీమహమూద్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్సు, పండితుల అప్‌గ్రేడేషన్ సమస్యలను పరిష్కరించాలని మహమూద్ కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఎండీ ఫరిదోద్దిన్, ప్రధాన కార్యదర్శి బుడుగు రాజేందర్, సంఘ బాధ్యులు డి.తిరుపతి, కె.శివకుమార్, లక్ష్మారెడ్డి, సునీత, అరుణ, శోభారాణి, సత్యనారాయణ, రమ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగంపై అధికారుల తనిఖీ

మద్దూరు జనవరి 5: మండలంలోని రేబర్తి, మద్దూరు, లద్నూరు, దూల్మిట్ట గ్రామాల్లో శుక్రవారం హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు విద్యుత్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దూరు ఏఈ బీ.అశోక్ మాట్లాడుతూ అన్ని మండలాల విద్యుత్ అధికారులు, సిబ్బంది గ్రామాల్లోని వినియోగదారులు విద్యుత్ వాడకంపై తనిఖీలు నిర్వహించారు. పోల్ టూ పోల్, డోర్ టూ డోర్ సర్వీసులను తనిఖీల చేసినట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యంపై రెండు కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న విద్యుత్ లోడుకు సరిపోను విద్యుత్ వాడకం జరుగుతున్నదీ లేనిది తనిఖీ చేశారని తెలిపారు. ఉన్నలోడుకు అధికంగా విద్యుత్ వినియోగం జరిగితే 1 కిలో వాట్ కింద నమోదు చేస్తామన్నారు.



రేబర్తిలో విద్యుత్ మీటర్ తనిఖీ చేస్తున్న హుస్నాబాద్ రూరల్ వేస్ట్ ఎఈ లక్ష్మణ్

నేరెళ్ల ఘటనపై సీపీఐ పాదయాత్ర

▸▸ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్, జనవరి 5: నేరెళ్ల ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఈనెల 6న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరుల స్థూపం నుంచి నేరెళ్ల వరకు సీపీఐ చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యడ సృజన్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవనంలో చలో నేరెళ్ల వల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సృజన్‌కుమార్ మాట్లాడుతూ నేరెళ్లలో ఇసుక మాఫీయా ఆగడాలకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించిన వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని చిత్రహింసలకు గురిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంత్రి కేటీఆర్ తన అనుచరులతో ఇసుక మాఫీయాను పోత్సహిస్తున్నట్లు ఆరోపించారు. సంఘటన జరిగి ఏడాది గడుస్తున్నా నేటి వరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. సంఘటనలో గాయపడిన వారికి పూర్తిస్థాయి చికిత్స అందించాలని, చనిపోయిన కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని, ఇసుక అక్రమ రవాణాపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బద్దిపడిగ రాజారెడ్డి, గురాల హన్మిరెడ్డి, ఎనగందుల లక్ష్మీనారాయణ, జేరిపోతుల జనార్ధన్, అయిలేని సంజీవ్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీకాంత్, మల్లారెడ్డి తదితరులున్నారు.

గ్రామాభివృద్ధికి 'కమిటీ'లు కృషి చేయాలి

మద్దూరు జనవరి 5: స్వచ్ఛభారత్ మిషన్, ఇంకుడు గుంతలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా గ్రామజ్యోతి కమిటీలు పాటుపడాలని స్వచ్ఛభారత్ రీసోర్స్ పర్సన్ పీ.రాజమణి తెలిపారు. శుక్రవారం మండలంలోని రేబర్తి, వల్లంపట్ల గ్రామాల్లో ఆయా సర్పంచులు అందె భూపతి, గూళ్ల ఆనందం అధ్యక్షతన గ్రామజ్యోతి కమిటీలకు నిర్వహించిన అవగాహన సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఆరుబయట మలమూత్ర విసర్జనతో పరిసరాలు కలుషితమై ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు. దోమలు, ఈగలు వృద్ధి చెంది ఆరోగ్యాన్ని పాడుచేస్తాయన్నారు. భూగర్భజలాల పెంపుకు ఇంకుడు గుంతలను ప్రతి ఒక్కరూ నిర్మాణించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన గ్రామజ్యోతి కమిటీలు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అమలుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీవోటీ డి.నర్సింహులు, పంచాయతీ సెక్రటరీ కందకట్ల శ్రీదర్, మాజీ ఎంపీపీలు మఠం భద్రయ్య, బెల్లపు యాదయ్య, చంద్రమౌళి, డీలర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామజ్యోతి కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామజ్యోతి కమిటీలకు సూచనలిస్తున్న రీసోర్స్ పర్సన్

కవి సిద్ధప్ప కుమారుడికి సన్మానం

కోహెడ, జనవరి 5: మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో వరకవి సిద్ధప్ప ఆశ్రమంలో అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్ధప్ప కుమారుడు, రిటైర్డు ఉపాధ్యాయుడు అనంతరం వరంమాణిక్య లింగంను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి మాణిక్యం లింగంకు మెమోంటోను అందించారు. సిద్ధప్ప వారసులైన అనంతవరం మాణిక్యలింగం, వీరేశలింగం, ప్రపంచ తెలుగు మహసభ సమ్మేళనంలో ఆలపించడం, మంత్రులచే సన్మానించడం ఎంతో అభినందనీయమన్నారు. సిద్ధప్ప వరకవి సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప అభ్యుదయ కవి అని పలువురు కొనియాడారు. ఇందులో విశ్రాంతి ఆచార్యులు మరాఠీ పోశయ్య, ట్రస్టు చైర్మన్ గంగుల రమేష్, సభ్యులు నరాల కోటేశ్వర్, తొగిటి సత్యనారాయణ, సిద్ధప్ప మనుమడు సిద్ధిరాములు, గ్రామస్థులున్నారు.



మాణిక్యం లింగంను సన్మానిస్తున్న అక్షయ ఫౌండేషన్ సభ్యులు

అనాథ వృద్ధుడికి బియ్యం అందజేత

కోహెడ, జనవరి 5: మండలంలోని రాంచంద్రాపూర్‌లో అనాథ వృద్ధుడు బాణాల వెంకటయ్యకు బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో 40 కిలోల బియ్యం అందజేశారు. బయోమెట్రిక్ సిస్టమ్‌తో తనకు రావాల్సిన అంత్యోదయ కార్డు మ్యాచ్ కాకపోవడంతో మూడు నెలలుగా బియ్యం రాలేదు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు అప్పటికప్పుడు 40కిలోల బియ్యం, ఒక బ్లాంకెట్, స్వెటర్‌ను అందచేశారు.

రేగొండ మీదుగా కరీంనగర్‌కు ఆర్టీసీ బస్సు

హుస్నాబాద్, జనవరి 5 : హుస్నాబాద్ నుంచి రేగొండ మీదుగా కరీంనగర్‌కు శనివారం నుంచి కొత్తగా ఆర్టీసీ బస్సును నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ సదాశివరావు తెలిపారు. ప్రతిరోజు ఉదయం హుస్నాబాద్ నుంచి నాగారం, మహ్మదాపూర్, బొమ్మనపల్లి, రేగొండ, చిగురుమామిడి, ములుకనూర్, కొత్తపల్లి మీదుగా కరీంనగర్‌కు వెళ్ళుతుందని, మళ్ళీ ఇదే రూట్లో హుస్నాబాద్‌కు వస్తుందని తెలిపారు. మరో ట్రిప్ సాయంత్రం కూడా నడిపిస్తున్నట్లు వెల్లడించారు. ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేకలకు ఆహారంగా హరిత మొక్కలు

- లోపించిన అధికారుల పర్యవేక్షణ
- పట్టించుకోని హరిత సైనికులు

ములుగు, జనవరి 5: రాష్ట్రంలోని హరిత హారం కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. ప్రతి జిల్లాలోనూ ఎన్నడూ లేని విధంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సిద్దిపేట జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే విధంగా హరితహారంలో అత్యధిక మొక్కలు నాటారు. మొక్కలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని హరిత సైనికులను కూడా నియమించి, సైకిళ్ల పంపిణీ చేశారు. కానీ అటు అధికారుల పర్యవేక్షణ లోపం,


ములుగులో హరితహారం మొక్కను మేస్తున్న మేక

హరిత సైనికుల నిర్లక్ష్యంతో హరితహారం మొక్కలు మేకలకు ఆహారంగా మారాయి. సాక్షాత్తు సీఎం కేసీఆర్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ములుగులో నాటిన హరితహారం మొక్కలను మేకలు మేయడం ఆంధ్రజ్యోతి కెమెరాకు చిక్కింది. మండలంలో మూడో విడత హరితహారంలో 6లక్షల మొక్కలు నాటారు. అలాగే పలు మొక్కల ట్రీగార్డులు కూడా వంగిపోయాయి. అయినప్పటికీ వాటిని పట్టించుకునే వారే లేరని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన మొక్కలను సంరక్షించి, ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే తనయుడి ఆర్థిక సహాయం

రాయపోల్, జనవరి 5: దౌల్తాబాద్ మండలం గొడుగుపల్లిలో మంత్రి మల్లేషం అనే వ్యక్తి కొంత కాలంగా కిడ్నీల వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నాడు. ఆయనకు వారంలో రెండు సార్లు గాంధీ ఆస్పత్రికి వెళ్లి డయాలసిస్ చేయించుకోవాల్సి వస్తోంది. ఈ విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తనయుడు సోలిపేట సతీష్‌రెడ్డి శుక్రవారం ఏఎంసీ చైర్మన్ రణంజ్యోతి, సర్పంచ్ రణం శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మల్లేషం భార్య లక్ష్మికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సిద్దిపేట ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకునేలా కృషి చేస్తానని


గొడుగుపల్లిలో ఆర్థిక సహాయం అందజేస్తున్న సోలిపేట సతీష్‌రెడ్డి

పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూపాల్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, రాంచంద్రంగౌడ్, శ్రీధర్, అంజీ తదితరులు పాల్గొన్నారు.

'కాళేశ్వరం' నిర్మాణానికి సహకరించండి

గజ్వేల్, జనవరి 5: కాళేశ్వరం కాలువ నిర్మాణానికి సహకరించాలని గజ్వేల్ ఆర్డీవో విజయేందర్‌రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని క్యాసారంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం కాలువ నిర్మాణానికి ప్రజలు సహకరించాలని కోరారు. గోదావరి నీటిని గజ్వేల్‌కు తీసుకువచ్చేందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత రైతాంగం సాగునీరు వస్తే బాగుపడతారన్నారు. పెద్ద మనసుతో రైతులు సహకరించాలన్నారు. క్యాసారం గ్రామంలో కాలువ నిర్మాణంలో భాగంగా 52 ఎకరాల భూమి భూసేకరణ జరుగనున్నదన్నారు. ఆయనవెంట తహసీల్దార్ నిర్మల, ఆర్ఐ అశోక్ ఉన్నారు.


క్యాసారం గ్రామ రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో విజయేందర్‌రెడ్డి

మల్లన్నసాగర్ భూసేకరణపై గ్రామసభలు

రాయపోల్, జనవరి 5: మల్లన్నసాగర్ కాల్వల కోసం సేకరించే భూసేకరణపై ఈనెల 5న దొమ్మాట, సూరంపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు దౌల్తాబాద్ తహసీల్దారు నరెందర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు హాజరు కావాలని కోరారు. సిద్దిపేట ఆర్డీవో ముత్యంరెడ్డి ఈ సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

గజ్వేల్ ఇన్‌చార్జి ఏసీపీగా మహేందర్

గజ్వేల్, జనవరి 5: గజ్వేల్ ఇన్‌చార్జి ఏసీపీగా హుస్నాబాద్ ఏసీపీగా పనిచేస్తున్న సందెపోగు మహేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఏసీపీగా ఉన్న బాలాజీ ట్రాఫిక్ పూర్తి స్థాయి ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో హుస్నాబాద్ ఏసీపీగా ఉన్న మహేందర్‌కు అదనంగా గజ్వేల్ బాధ్యతలను సీపీ శివకుమార్ అప్పగించారు. కాగా శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు కృషి చేస్తానన్నారు.


గజ్వేల్ ఇన్‌చార్జి ఏసీపీగా బాధ్యతలను స్వీకరించిన మహేందర్

పంచాయతీలకు మినీ వాహనాల పంపిణీ

ములుగు, జనవరి 5: గ్రామాల్లోని చెత్తను సేకరించేందుకు బ్యాటరీ సహాయంతో నడిచే మినీ ఎలక్ట్రానిక్ వాహనాలను మండల అభివృద్ధి అధికారి కౌసల్యాదేవీ శుక్రవారం పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వాహనాలను నడిపి క్షీరసాగర్ గ్రామ పంచాయతీకి ఎంపీటీసీ తారకసురేష్ ఆధ్వర్యంలో వాహనాన్ని అందిజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త సేకరణ వాహనాలను వినియోగించాలన్నారు. వీటితో కాలుష్యం కూడా నివారించవచ్చున్నారు. ములుగు, మర్కూక్


వాహనాన్ని నడుపుతున్న ఎంపీడీవో కౌసల్యదేవీ

మండలాలకు 16 వాహనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాల్లో సదుపాయాల కల్పనకు కృషి

- రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ నర్సింలు

గజ్వేల్, జనవరి5: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నేషనల్ రూర్బన్ మిషన్(ఎన్ఆర్ఎం) దోహదం చేస్తుందని రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ నర్సింలు తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రూర్బన్ మిషన్ కార్యక్రమానికి జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూర్బన్ మిషన్‌తో గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులనులపై అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, డీఏవో శ్రావణ్‌కుమార్, ఏపీడీ ప్రభాకర్, సీపీవో ఓంప్రకాశ్, సురేందర్‌రెడ్డి, లింగారెడ్డి, యాదగిరి, వాసుదేవ్, వీరశెట్టి, ప్రవీన్‌కుమార్, ఆశారాణి, శ్రీకాంత్ తదితరులున్నారు.


ఎన్ఆర్ఎంపై వివరిస్తున్న పీఎం నర్సింలు

'తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి'

కొండపాక, జనవరి5: సాంప్రదాయ సేవలతో పాటు సంకేతిక పరమైన సేవలను అందిస్తున్న పోస్టాల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ డివిజన్ పోస్ట్‌ఆఫీస్ సూపరింటెండెంట్ బాసంగి సురేష్ కుమార్ అన్నారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో వందశాతం బీమా పొందిన సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ గ్రామీన తపాలా జీవితబీమా గ్రామంగా తిమ్మారెడ్డిపల్లి ఎంపిక అయిందన్నారు. గ్రామంలో 450 ఆవాస గృహాలు ఉండగా అందులో 430అర్హులైన వారికి జీవిత బీమా ఇపించామన్నారు. ప్రతి ఇంటికి ఒక గ్రామీణ తపాల జీవిత భీమాను అందచేసినట్టు తెలిపారు. పోస్టాఫీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, బీపీఎం శివకుమార్, అంకిత్ బాల బ్రహ్మం, నాగేశ్వర్, శ్రావణ్‌కుమార్ దితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వాస్తు పరిశీలన

గజ్వేల్, జనవరి 5: గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌ను రాష్ట్ర వాస్తు సలహాదారు సుద్దాల సుధాకర్‌తేజ శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో నిర్మిస్తున్న క్వార్టర్స్‌ను పరిశీలించిన ఆయన పూర్తి స్థాయిలో తెలుపు రంగును వేయాలని సూచించారు. ఉద్యానవనవశాఖ అధికారులతో మాట్లాడిన ఆయన క్వార్టర్స్ ఆవరణలో పండ్లు,పూలమొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. ఆయనవెంట ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ బాలప్రసాద్, కాంట్రాక్టర్ కిషన్‌రెడ్డి తదితరులున్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

కొండపాక, జనవరి 5: గ్రామాల్లో కనీస వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీపీ బీ.రాదాకిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దుద్దేడలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు బాకి భూమవ్వ, మల్లేషం, నర్సింలు, నాయకులు ఎగుర్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రాయపోల్, జనవరి 5: దౌల్తాబాద్‌లో శుక్రవారం టీటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో నర్సమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీటీఎఫ్ మండలాధ్యక్షుడు పర్వతం నర్సయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీటీఎఫ్ నాయకులు శ్రీనివాస్,రాజు తదితరులున్నారు.

'రుణపడి ఉంటాం'

ములుగు, జనవరి 5: తెలంగాణ రాష్ట్రంలోని యాదవుల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అఖిల భారత యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూచారం రవిందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ప్రభుత్వం పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రెలకు మండల పశు వైద్య వైద్యాధికారి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తమను ఎవరూ పట్టించుకోలేదని, తమ అభివృద్ధికి కృషి చేసిన సీఎం కేసీఆర్‌కు, టీఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో గొర్రెల కాపరుల సంఘం గ్రామాధ్యక్షుడు యాదగిరి, నాయకులు ఎల్లయ్య, లింగయ్య, వైద్యసిబ్బంది వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకై ధర్మదీక్ష

జగదేవ్‌పూర్, జనవరి 5: సీపీఎస్ రద్దు చేయించడానికే ఈ నెల 7న ఆయుత ధర్మదీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీఎస్‌సీపీఎస్‌ఈయూ జగదేవ్‌పూర్ మండలాధ్యక్షుడు నరేందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జగదేవ్‌పూర్లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే సీపీఎస్‌ను రద్దుచేసే అవకాశముందన్నారు.

మన ఇంటి పంట..!



హైదరాబాద్, జనవరి5 (ఆంధ్రజ్యోతి): కొంటున్న ఆకుకూరల నాణ్యతపై సందేహాలున్నాయా? అప్పటికప్పుడు పండిన.. తాజా కూరగాయలు, ఆకుకూరలనే వాడాలనుకుంటున్నారా? సేంద్రియ పద్ధతుల్లో పండిన కూరగాయలని కళ్ల ముందు ధ్రువీకరణ కావాలనుకుంటున్నారా? జంట నగరాల్లో నివసిస్తున్న ఇలాంటి పర్యావరణ ప్రియుల కోసమే తెలంగాణ ప్రభుత్వం మన ఇల్లు - మన కూరగాయలు పథకాన్ని తీసుకువచ్చింది. ఏటా రాష్ట్రీయ కృషి వికాస్ యోజనా(ఆర్కేవీవై) కార్యక్రమం కింద మన ఇల్లు- మన కూరగాయలు పథకంలో భాగంగా అర్బన్ ఫార్మింగ్ యూనిట్లను ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తోంది. ఈ ఏడాది 1100 యూనిట్లను ఈ పథకంలో భాగంగా లబ్ధిదారులకు సరఫరా చేయడానికి ప్రణాళిక రూపొందించుకుంది. వీరిలో ఇంతవరకు 780 మంది లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీ జరిగింది. ఆర్కేవీవై కింద ప్రభుత్వం ఈ పథకాన్ని సగం సబ్సిడీపై అమలు చేస్తోంది. పట్టణంలో నివసిస్తూ 50 నుంచి వంద చదరపు అడుగుల వరకు ఇంటి పైకప్పు/పెరటి స్థలము/బాల్కనీ ఉండి.. నీటి సదుపాయం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. దరఖాస్తు దారుడు తన అడ్రస్ ప్రూఫ్‌తో పాటుగా పాస్ పోర్టు సైజు ఫొటోనూ జత చేర్చి ఉద్యానవనశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పథకం 200 చదరపు అడుగులు మించి మంజూరు చేయరు. ఈ పథకంలో భాగంగా కూరగాయలు పెంచేందుకు కావాల్సిన సిల్పాలిన్ కవర్లు, మట్టి మిశ్రమం, విత్తన సంచి, వేపపిండి, వేపనూనె, పనిముట్లను సగం సబ్సిడీపై ఉద్యానవనశాఖ ఇస్తుంది. ప్రతి ఇంటికీ 2 యూనిట్లను ఇవ్వడంతో పాటుగా సాగుపై ఉచిత శిక్షణా ఇస్తుంది. కిట్- ఏ యూనిట్ ధర రూ. 6 వేలు కాగా.. సబ్సిడీ పోను రూ. 3 వేలకు అందించనుంది. మట్టి మిశ్రమం లేకుండా అయితే సబ్సిడీ పోను రూ. 2 వేలకు కిట్‌ను అందిస్తుంది. కిట్ - బిని మట్టి మిశ్రమంతో అయితే రూ. 1900, మట్టి మిశ్రమం లేకుండా అయితే రూ. 1400కు పంపిణీ చేయనుంది.

ఈ పథకంలో భాగంగా కూరగాయలను గచ్చు/బాల్కనీ/పైకప్పులపై పెంచుకోవచ్చు. 3నుంచి4 అడుగుల వెడల్పు, 9-20 అంచుల లోతు ఉండే బెడ్లను తయారు చేసి పెంచొచ్చును. సూర్యరశ్మి, సాగునీటి లభ్యత చూసుకోవాలి. కాగా.. ఎర్రమట్టి, సేంద్రియ ఎరువులను 2:1 నిష్పత్తిలో ఉపయోగించాలి. సేంద్రియ ఎరువులుగా పూర్తిగా చివికిన పశువుల ఎరువు/వర్మీ కంపోస్టు/కోకాపీట్‌లను లేదా వీటి మిశ్రమాన్ని ఉపయోగించాలి. మన ఇల్లు మన కూరగాయలు కార్యక్రమంలో ఆకు కూరలు(పాలకూర, మెంతికూర, కొత్తిమీర, చుక్కకూర, గోంగూర, బచ్చలి, తోట కూర, పుదీన తదితరాలు), దుంప కూరలు(ముల్లంగి, క్యారట్, ఆలుగడ్డ, ఉల్లి పరక, బీట్ రూట్), పూల కూరలు(కాలి ఫ్లవర్, అరటి, క్యాబేజీ), గింజ కూరలు(బీన్స్, బఠానీలు, తీయని మొక్కజొన్న), కూరగాయలు(బెండ, వంకాయ, టమాటా, గోరుచిక్కుడు, తీగజాతి పందిరి రకాలైన సొరకాయ, కాకర, బీర, పొట్లకాయ), పండ్లు(ఆపిల్ రేగు, సీతాఫలం, బొప్పాయి)... పండడానికి అనువైన కూరగాయలు, పండ్ల రకాలు. పెరుగుతున్న జనాభా, కూరగాయల ఖర్చు, పోషకాహార లోపం, పట్టణాల్లో స్థలాభావంలను దృష్టిలో పెట్టుకుని ఉద్యానవనశాఖ జంట నగరాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

పథకం అమలు తీరు ఇదీ

సంవత్సరం	సబ్సిడీ	యూ.పం.లక్ష్యం	సాధించింది	అయిన వ్యయం (రూ. లక్షల్లో)
2014-15	50శాతం	600	600	64
2015-16	50 శాతం	700	700	46
2016-17	25 శాతం	600	200	6.4
2017-18	50 శాతం	1100	780	7.17
మొత్తం		3000	1896	123.57

● యూ.పం.: యూనిట్ల పంపిణీ

మన ఇల్లు.. మన కూరగాయలు ● జీహెచ్ఎంసీ పరిధిలో అమలు చేస్తున్న ఉద్యానవన శాఖ ● ఈ ఏడాది 1100 యూనిట్లు మంజూరు

కిట్ - ఏ

వస్తువులు	పరిమాణం(సంఖ్య)
సిల్పాలిన్ కవర్స్	నాలుగు కవర్లు(40 ఇంచుల డయా, 12 ఇంచుల లోతు, 250జీఎస్ఎం)
మట్టి మిశ్రమం	52 ఘనపు అడుగుల ఎర్రమట్టి, పశువుల ఎరువు, 2:1 నిష్పత్తిలో 20 పాలీ బ్యాగులు)
విత్తనాలు	12 రకాల కూరగాయల విత్తనాలు
వేపపిండి	25 కిలోలు
వేపనూనె	500 మిల్లీ లీటర్లు
పనిముట్లు	ఒక యూనిట్

(కుర్పీ, సికేచర్, చిన్న స్ప్రేయర్, షవర్, చేతి సంచి)

కిట్ - బి

వస్తువులు	పరిమాణం(సంఖ్య)
గ్రో బ్యాగ్స్	(1X1X1) 12 ఇంచుల డయా, 12 ఇంచుల లోతు, 90 జీఎస్ఎం 22 బ్యాగులు
మట్టి మిశ్రమం	26 ఘనపుటడుగుల మట్టి, పశువుల ఎరువు, 2:1 నిష్పత్తిలో పాలీ బ్యాగులు
వేపపిండి	25 కిలోలు
వేపనూనె	500 మిల్లీ లీటర్లు
పనిముట్లు	ఒక యూనిట్

(కుర్పీ, సికేచర్, చిన్న స్ప్రేయర్, షవర్, చేతి సంచి)

రాష్ట్రం ఏర్పడ్డాక.. 1886 యూనిట్ల పంపిణీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పథకం కింద ఉద్యానవన శాఖ ఇప్పటివరకు 1886 యూనిట్లను సంబంధిత లబ్ధిదారులకు అందజేసింది. ఇందుకుగాను రూ. 1.23 కోట్ల మేరకు ఖర్చు చేసింది.



వాకింగ్.. 2018

కొత్త సంవత్సరాన్ని సరికొత్త నిర్ణయాలతో ఆరంభిస్తున్నారు నగరవాసులు.. అనుకున్నదాన్ని ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో వాకింగ్ చేసేవారు పెరగడం గమనార్హం. వారిలో కొత్తగా వాకింగ్ మొదలుపెట్టిన వారే కాదు.. గతేడాది మధ్యలో ఆపేసి మళ్లీ ప్రారంభించిన వారూ ఉన్నారు.

- **నూతన సంవత్సరంలో పెరిగిన వాకర్లు**
- **నిర్ణయాల్లో భాగంగా నడక ప్రారంభించిన నగరవాసులు**
- **కంటిన్యూ చేసే వారెందరు..?**



సికింద్రాబాద్, జనవరి5 (ఆంధ్రజ్యోతి): వాకింగ్.. కుల, మత, వర్గ, భాష, వయో భేదం లేకుండా ప్రతి ఒక్కరిలోనూ ఉత్సాహాన్ని పెంపొందించే టానిక్. అందరినీ శారీరకంగా, మానసికంగా పటుత్వంతో ఉంచే క్రియ. దైనందిన జీవితంలో క్రమశిక్షణను నేర్పించే సాధనం. అటు వ్యక్తిగత సమస్యలు, ఇటు సామాజిక సమస్యలతో సతమతమవుతున్న ప్రజానీకానికి మానసిక స్వాంతన చేకూర్చే ఉత్తమ ఆయుధం. ఇంటా, బయటా ఎదురయ్యే ఒత్తిళ్లను దీటుగా ఎదుర్కొంటూ, వాటిని సమర్థవంతంగా అధిగమించే శక్తియుక్తులను వాకింగ్ ప్రసాదిస్తుంది. ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇస్తుందన్న వాస్తవాన్ని గుర్తించడంతో గడిచిన కొద్ది సంవత్సరాలుగా వాకింగ్‌కు ఎనలేని ప్రాధాన్యత ఏర్పడింది. ఒకప్పుడు భారీ కాయులు మాత్రమే చేసే వాకింగ్...నేటి కాలంలో ప్రతి ఒక్కరూ అనుసరించడం విశేషం. శరీర బరువును బట్టి కాకుండా..... ప్రతి ఒక్కరూ వాకింగ్‌కు అధిక ప్రాధాన్యమిస్తున్నారు.

ఏటా పెరుగుతున్న వాకర్లు

వాకింగ్ ప్రాముఖ్యం నానాటికీ పెరుగుతోంది. నగరం, శివార్లలోని పార్కులు, మైదానాలు, కాలనీలు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో వాకర్లతో కళకళలాడుతున్నాయి. ఎన్నో దశాబ్దాలుగా వాకింగ్‌కు కేరాఫ్‌గా ఉన్న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఏటా వాకర్ల సంఖ్య పెరుగుతుండడం గమనార్హం. జనరల్ బజార్, ఆవులమంద, సోమ సుందరం వీధి, కళాసిగూడ, కుమ్మరిగూడ, రాణిగంజ్, రాంగోపాల్‌పేట్, టకారబస్తీ, ఆదయ్యనగర్, రెజిమెంటల్‌బజార్, మారేడుపల్లి, పికెట్, కార్ఖాన, మడ్‌ఫోర్టు, సిక్‌విలేజీ, అన్నానగర్, రసూల్‌పురా, బాలంరాయి తదితర ప్రాంతాలకు చెందిన వాకర్లతో నిత్యం పరేడ్‌గ్రౌండ్ కళకళలాడుతూ ఉంటుంది. రోజూ తెల్లవారుజాము 5 గంటల నుంచి 7.30 గంటల వరకు.... రెండు వేల మందికిపైగా ఇక్కడ వాకింగ్ చేస్తుంటారు. విద్యార్థులు, ఉద్యోగులు అందరి కంటే ముందుగా వాకింగ్ చేసి వెళ్లిపోతుంటారు. వ్యాపారులు, వయో వృద్ధులు కాస్త ఆలస్యంగా వస్తుంటారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో కొందరు తమ దైనందిన కార్యకలాపాల్లో వాకింగ్‌ను కొత్తగా చేర్చారు. నూతన సంవత్సరంలో పరేడ్ గ్రౌండ్‌కు వచ్చిన వారిలో సుమారు 110 మందికి పైగా కొత్త వాకర్లు ఉండడం గమనార్హం.



రోజూ వాకింగ్ చేస్తే..

- శారీరక దృఢత్వం, మానసిక వికాసం సాధ్యమవుతుంది.
- ఒంటి నొప్పులు దూరమవుతాయి.
- మానసిక ప్రశాంతత చేకూరుతుంది.
- రోజంతా, విధి నిర్వహణలో చురుగ్గా ఉండొచ్చు.
- బద్ధకం దూరమవుతుంది.
- తెల్లవారుజామునే నిద్ర లేచి, వాకింగ్‌కు వెళ్లడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుంది.

ఫిట్ గురు..



మూడు రోజులుగా...

కొత్త సంవత్సరంలో వాకింగ్ ప్రారంభించాను. నాతో పాటు మిత్రుడు రాజా కూడా వస్తున్నాడు. గతేడాది కూడా వాకింగ్ చేసి కొన్ని కారణాల వల్ల ఆపేశాను. ఈ ఏడాది నుంచి అలా కాకుండా కంటిన్యూ చెయ్యమన్న లక్ష్యంతో ఉన్నా. నాతో పాటు ఒకొకరు తోడు ఉన్నారు కాబట్టి రోజూ వాకింగ్‌కు వస్తాను.

- పడాల మధు





వాకింగ్ చేయకుంటే ఏదో వెలితి

నేను జనరల్ బజార్‌లో నివసిస్తున్నాను. 15 ఏళ్లుగా వాకింగ్ చేస్తున్నాను. రోజూ పరేడ్ గ్రౌండ్‌కు వచ్చి వాకింగ్ చేస్తాను. ఓపెన్ మైదానం కావడం, చెట్లు ఉండడంతో స్వచ్ఛమైన గాలి పీలుస్తున్న అనుభూతి కలుగుతుంది. ఒక్కోసారి నీటి సరఫరాలో జాప్యం వల్ల వాకింగ్ మిస్సవుతుంటాను.

- నిర్మల (జనరల్ బజార్, సికింద్రాబాద్)



ఇరవై ఏళ్లుగా...

ఇరవై ఏళ్లుగా వాకింగ్ చేస్తున్నాను. అందుకే ఆరోగ్యంగా ఉంటున్నాను. ఇప్పటి వరకూ దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరలేదు. అప్పుడప్పుడు జలుబు, దగ్గు లాంటివి తప్ప. అందుకే ప్రతి రోజూ తప్పకుండా వాకింగ్ చేయడానికి ఇష్ట పడతాను. కుండపోత వర్షం పడితే మాత్రం డుమ్మా కొడతాను.

- లీల (ఆవులమంద, సికింద్రాబాద్)

గేమింగ్ అనగానే అది చిన్నపిల్లలకు సంబంధించిన విషయమనో... లేక కాలక్షేపానికి ఆడుకునే ఆటనో అనుకుంటాం. వాస్తవానికి గేమింగ్ ఒక మల్టీ మిలియన్ డాలర్ల విపణి. ఇప్పటికే అమెరికా తదితర పాశ్చాత్య దేశాల్లో ప్రజల నిత్య జీవితంలో భాగమైన గేమింగ్ ఇప్పుడిప్పుడే దేశంలోనూ విస్తరిస్తోంది. నగరంలోనూ ఖ్యాతి పొందుతోంది.



గేమింగ్

ఉద్యోగ, పారిశ్రామిక అవకాశాలకు దారి

ఇటీవల నగరంలో నేషనల్ గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్‌ను నాస్కాం ఆధ్వర్యంలో నిర్వహించగా దేశవిదేశాలకు చెందిన గేమింగ్ డెవలప్‌మెంట్ కంపెనీలు, గేమింగ్ పరిశ్రమకు చెందిన ఇతర సంస్థలు అందులో పాల్గొన్నాయి. ఈ గేమింగ్‌కు సంబంధించిన విశేషాలను, ఆ మాయా ప్రపంచంలోని సంక్లిష్టతలను కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యక్తుల ద్వారా తెలిపే ప్రయత్నమే ఈ కథనం..

అల్లాపూర్, జనవరి 5, (ఆంధ్రజ్యోతి)

సిమ్యులేటర్ ఆధారిత ట్రైనింగ్

సిమ్యులేటర్ అనేది కూడా గేమింగ్‌లోని అంశమే. ఒక ఫ్లైట్ సిమ్యులేటర్‌లో అచ్చంగా విమానంలో ఉండే కంట్రోల్స్‌ని అనుసంధానించి పైలట్ తను ప్రాక్టీస్ చేయవచ్చు. గత కొంత కాలంగా మోటార్ డ్రైవింగ్ స్కూళ్ళవారు కూడా ఈ సిమ్యులేటర్లు ఉపయోగించి కొత్తగా డ్రైవింగ్ నేర్చుకోవాలనుకునేవారికి వాటి మీద తర్ఫీదిస్తున్నారు. ఇలా చేయటం వలన రెండు ఉపయోగాలు. సిమ్యులేటరే కాబట్టి రోడ్డు ప్రమాదావకాశం లేదు. రెండవది ఇది పూర్తిగా రియాలిటీకి దగ్గరగా ఉంటుంది కాబట్టి సిమ్యులేటర్ మీద సాధన చేసినా వాస్తవంలో ప్రాక్టీసు చేసినట్టు పరిగణించొచ్చు.

ఉపయోగాలు అపారం

వర్చువల్ రియాలిటీ ఒక అద్భుత ప్రపంచం

మీరు కూర్చున్న కుర్చీలోనుంచి దిగకుండా, మీ గదిలోనుంచి బయటికి రాకుండానే సముద్రతీరాలు దాటేయొచ్చు. హిమాలయాలు అధిరోహించొచ్చు. అచ్చం అలాంటి అనుభూతినే వీఆర్ (వర్చువల్ రియాలిటీ)తో పొందొచ్చు. నిజానికి వీఆర్ చాలా సరళమైన, సామాన్యమైన ప్రక్రియ. కళ్లకు అద్దాలు, చెవులలో ఇయర్‌ఫోన్లు పెట్టుకుంటే సరి. ఇక మీరు మయ సభలోకి ప్రవేశించినట్టే. వీఆర్ కిట్‌లో మీరు ఏ సాఫ్ట్‌వేర్ లోడ్ చేస్తే దానికి అనుగుణంగా వాతావరణం సృష్టింపబడుతుంది. మీరు కిట్ ధరించినంత సేపు కృత్రిమ ప్రపంచంలో విహరించొచ్చు.

ఐటీ కంపెనీలకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలనందిస్తోందని, వాటిల్లో భాగంగా ఇప్పుడు కాన్ఫరెన్స్‌లలో పాల్గొన్న కంపెనీలకు 50 శాతం రాయితీ ఇస్తుందని అధికారి ఒకరు తెలిపారు.

కొలాబరేటివ్ గేమ్, దీనిని ఇద్దరు ఆడతారు, అయితే గెలిస్తే ఇద్దరూ గెలుస్తారు లేదా ఇద్దరూ ఓడిపోతారు. ఘటంలా కనిపించే ఒక చాంబర్‌లో తల దూర్చి నిలబడతారొకరు, తమ పార్టనర్ ఇచ్చే ఆదేశాలు విని వారు లక్ష్యం చేరుకోవాలి. లోపలున్నవారికి తమ సహచరుల ఆదేశాలు తప్ప మరేం వినిపించదు. జైరోస్కోప్ ఆధారంగా సాగే ఈ గేమ్ అంత ఈజీ కాదంటున్నారు యూనివర్సిటీ ఆఫ్ జెనీవాలో గేమింగ్‌లో ఒక విభాగానికి చెందిన హెడ్ మార్గాక్స్ ఛార్వోలిన్.



యూకేలో 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసువారు గేమింగ్ చేస్తారు. గేమింగ్‌ను వివిధ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తారు. భారత్‌లో గేమింగ్ నైపుణ్యం కలవారు ఎక్కువ ఉన్నారు, వారికి సరైన ప్రోత్సాహక వాతావరణం కల్పిస్తే గేమింగ్ రంగంలో బాగా రాణించగలరు. నాకు 30 ఏళ్లుగా గేమ్‌లపై అవగాహన ఉంది. దాదాపు అన్ని రకాల గేమ్‌ల విశిష్ఠతలు, వాటిల్లోని లోటుపాట్లు తెలుసు. అమెరికన్ గేమ్ విట్నెస్ అత్యంత సంక్లిష్టమైంది, దానికి ఎంతో ఐక్యూ అవసరం.

- షాన్ క్లీవర్, గేమర్, టెక్నికల్ రైటర్, యునైటెడ్ కింగ్‌డం

చూసేందుకు హెడ్‌గేర్‌లా కనిపించే ఈ పరికరం లోపలి భాగంలో కొన్ని సెన్సార్లుంటాయి, వాటి ఆధారంగా దాదాపుగా అది మన మెదడు లోపలి ఆలోచనలను పసికట్టకలదు. ఇది మిగతా గేమింగ్ పరికరాలకు భిన్నం. దీన్ని నిర్మించింది చెన్నైకు చెందిన సంస్థ క్యూన్యూరో ఇండియా. డా. ధీరజ్, న్యూరో సర్జన్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న టీం మాటలలో.. ఈ ఆవిష్కరణకు కేవలం సాంకేతిక పరిజ్ఞానమే కాకుండా వైద్యరంగ పరిజ్ఞానం కూడా సమ్మిళితమైంది. మిగతా వీఆర్, ఏఆర్ పరికరాల్లా చేతులు లేదా కాళ్లను ఉపయోగించకుండా కేవలం మెదడులోని సంకేతాలతో కమాండ్స్‌ని గ్రహించ గలిగే విశిష్ఠత దీని సొంతం.

- భార్గవ, స్పెషలిస్ట్, క్యూన్యూరో ఇండియా, చెన్నై





ఆగ్మెంటెడ్ రియాలిటీలో రాణిస్తున్న హైదరాబాద్‌కు చెందిన కంపెనీ బిగ్‌కోడ్ టీం

కంటికి కనిపించే దానిని కెమెరాలో చిత్రించి దానిని ఆప్‌లో వాడుకుని కార్టూన్ లేదా ఇతరత్రా వీడియోలు తయారుచేయటానికి ఆగ్మెంటెడ్ రియాలిటీ ఉపయోగపడుతుంది. ఏఆర్ టెక్నాలజీ వాడి హైదరాబాద్‌కే చెందిన కంపెనీ బిగ్ కోడ్ నిర్మించిన ఆప్ ఆపిల్ షూటర్ విద్ ఆన్‌లైన్ ఫ్రెండ్స్ బాగా పాపులర్ అయ్యింది. గూగుల్‌ప్లేలో ఇప్పటికే 50 లక్షల మంది దీనిని డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఇంత విలక్షణత ఉన్న ఈ సాఫ్ట్‌వేర్ మొబైల్‌లో కూడా పనిచేస్తుందని కంపెనీ ప్రతినిధి రాజశేఖర్ తెలిపారు.

ప్రపంచ గేమింగ్ విపణిలో భారత్‌కు మెండుగా అవకాశాలున్నాయి. నగరంలో జరిగిన కాన్ఫరెన్స్ ద్వారా స్టార్టప్‌లు, చిన్న కంపెనీలకు మేము ప్లాట్‌ఫాం అందించదలిచాం. గేమ్ డెవలప్‌మెంట్ సహజ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కన్నా క్లిష్టమైనది, అయినా, భారత్‌లో గేమ్ డెవలపర్లకు ఆ క్లిష్టతకు తగ్గ నైపుణ్యం ఉన్నందునే పాశ్చాత్య దేశాలు గేమ్ డెవలపర్స్ కోసం భారత్ వైపు చూస్తున్నాయి.

- డారిల్ జూజార్టె, లీడ్, ఎన్‌జీఎఫ్, నాస్కాం



ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?



నూతిపల్లి బాలరాజ్
స్కూల్ అసిస్టెంట్

భూమి - ఆవరణాలు

1. 1492లో భారతదేశానికి చేరాలని బయలు దేరిన కొలంబస్‌ఏ దేశం?
ఎ) స్పెయిన్ బి) పోర్చుగల్
సి) ఇంగ్లండ్ డి) ఇటలీ

2. ఐరోపా నుంచి పశ్చిమ దిశగా బయలుదేరిన కొలంబస్ ఏ దీవులకు చేరుకున్నాడు?
ఎ) ఇండోనేషియా బి) ఫిలిప్పీన్స్
సి) కరేబియన్ డి) జపాన్

3. భూమి ఎటువైపు భ్రమణం చేస్తుంది?
ఎ) పడమర నుంచి తూర్పునకు
బి) తూర్పు నుంచి పడమరకు
సి) ఉత్తరం నుంచి పశ్చిమానికి
డి) దక్షిణం నుంచి ఉత్తరానికి

4. ఉత్తర, దక్షిణ ధృవాల ద్వారా భూమి మధ్యగా గీసిన ఊహా రేఖను ఏమంటారు?
ఎ) కక్ష్య బి) అక్షం
సి) భూ నాభి డి) భూమధ్య రేఖ

5. 180^0 తూర్పు, పశ్చిమ రేఖాంశానికి మరోపేరు?
ఎ) గ్రీనిచ్ రేఖాంశం బి) 0^0 రేఖాంశం
సి) అంతర్జాతీయ దినరేఖ డి) భూమధ్య రేఖ

6. వీటిలో భూమిని సమాన అర్ధగోళాలు చేసేది?
ఎ) గ్రీనిచ్ రేఖ బి) భూమధ్య రేఖ
సి) అంతర్జాతీయ దిన రేఖ డి) 0^0 రేఖాంశం

7. 'లాటిట్యూడ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) లాటిన్ బి) గ్రీక్
సి) రోమన్ డి) అరబిక్

8. లాటిట్యూడ్ అంటే అర్థం?
ఎ) పొడవు బి) నిలువు
సి) దూరం డి) వెడల్పు

9. Hemisphereలో Hemi అంటే అర్థం?
ఎ) అక్షాంశం బి) రేఖాంశం
సి) సగభాగం డి) పావు భాగం

10. అక్షాంశాల్లో పొడవు అనే పదానికి సమాన అర్థం ఇచ్చే పదం?
ఎ) లాటిట్యూడ్ బి) లాటిట్యూడ్
సి) లాంగిట్యూడ్ డి) మెరిడియన్

11. వీటిలో రేఖాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి పూర్తి వృత్తాలు కావు
బి) ప్రతి రేఖాంశం ప్రతి అక్షాంశాన్ని ఛేదిస్తుంది
సి) మొత్తం రేఖాంశాలు 180
డి) లండన్‌లోని గ్రీన్‌విచ్ రేఖాంశాన్ని 0^0 రేఖాంశం అంటారు

12. వీటిలో అక్షాంశాలకు సంబంధించి సరికానిది?
ఎ) ఇవి సమాంతర వృత్తాలు
బి) ధృవాల వైపునకు వెళ్తున్న కొద్దీ చిన్నవిగా అవుతాయి
సి) వీటి సంఖ్య 180
డి) భూమధ్య రేఖకు ఉత్తర ధృవానికి మధ్య భాగాన్ని దక్షిణార్ధగోళం అంటారు

13. యాంటీ మెరిడియన్ అంటే?
ఎ) 180^0 రేఖాంశం బి) 90^0 అక్షాంశం
సి) 60^0 అక్షాంశం డి) 0^0 రేఖాంశం

14. భూమి ఒక డిగ్రీ మేర కదలడానికి ఎంత సమయం పడుతుంది?
ఎ) 15 ని. బి) 30ని. సి) 1ని. డి) 4ని

15. మధ్యాహ్న రేఖలు అని వేటిని అంటారు?
ఎ) అక్షాంశాలు బి) రేఖాంశాలు
సి) ఆయన రేఖలు డి) ధృవాలు

16. గ్రీనిచ్ కంటే భారత కాలమానం?
ఎ) 5.30 గం. ముందు బి) 5.30 గంట వెనక
సి) 3.30గం. ముందు డి) 3.30 గంట వెనక

17. సముద్ర ప్రవాహాలు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ప్రవహించడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటులు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) పైవేవీ కావు

18. సముద్ర ఉపరితల నీటి మట్టం హెచ్చు, తగ్గులను ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

19. సముద్రంలో నీటి మట్టం ప్రతి రోజూ పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు?
ఎ) పోటు పాటు బి) ప్రవాహాలు
సి) తరంగాలు డి) అలలు

20. 'లితో' అంటే గ్రీక్ భాషలో అర్థం?
ఎ) బంతి బి) రాయి సి) నీరు డి) ఆవిరి

21. 'అట్మాస్ఫియర్'లో అట్మాస్ అనే గ్రీక్ పదానికి అర్థం?
ఎ) ప్రాణ వాయువు బి) నత్రజని
సి) జీవం డి) నీటి ఆవిరి


22. మధ్యధరా సముద్ర ద్వీప స్తంభం అని ఏ అగ్ని పర్వతాన్ని అంటారు?
ఎ) మౌంట్ పీలే బి) ఫుజియమా
సి) స్ట్రాంబోలి డి) ఏదీ కాదు

23. 'కిలిమంజారో' అగ్ని పర్వతం ఏ దేశంలో ఉంది?
ఎ) జపాన్ బి) ఇటలీ
సి) ఈక్వెడార్ డి) టాంజానియా

24. వీటిలో భారతదేశంలోని అగ్ని పర్వతం?
ఎ) నార్కొండం బి) మౌంట్ వెసువియస్
సి) మాయన్ డి) కోటోపాక్సి

టెట్ - 2017

సోషల్ స్టడీస్ కంటెంట్



25. సజీవంగా ఉన్న 3/4వ వంతు అగ్ని పర్వతాలు ఏ మహా సముద్ర అంచున ఉన్నాయి?
ఎ) హిందూ బి) అట్లాంటిక్
సి) ఆర్కిటిక్ డి) పసిఫిక్

26. ఉష్ణోగ్రతల్లో మార్పుల వల్ల శిలలు బలహీనమై, పగిలిపోయే ప్రక్రియను ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలాశైథిల్యం డి) నిక్షేపణ

27. గాలి, నీటి శక్తుల కారణంగా భూమి ఉపరితలంపై పొరలు కొట్టుకుపోవడాన్ని ఏమంటారు?
ఎ) క్రమక్షయం బి) రవాణా
సి) శిలా శైథిల్యం డి) నిక్షేపణ

28. కొలొరాడో నది ప్రత్యేకత?
ఎ) యూరప్‌లో అతి పెద్దనది
బి) అతిపెద్ద జలపాతాన్ని కలిగి ఉంది
సి) అతి పెద్ద అగాధ దరిని కలిగి ఉంది
డి) ఎడారి ప్రాంతంలో ప్రవహించేది

29. గోదావరి నదిపై బైసన్ గార్జ్ ఎక్కడుంది?
ఎ) రాజమండ్రి బి) పాపికొండలు
సి) బాసర డి) కందకుర్తి

30. నదులు V ఆకారం లోయను ఎక్కడ ఏర్పాటు చేస్తాయి?
ఎ) పర్వత ప్రాంతాల్లో బి) మైదాన ప్రాంతాల్లో
సి) సముద్ర తీరాల్లో డి) పైవేవీ కావు

31. ప్రపంచంలో ఎత్తయిన జలపాతం?
ఎ) నయాగరా బి) ఏంజెల్
సి) టుగెలా డి) జోగ్

32. ఏంజెల్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) చురున్ బి) అమెజాన్
సి) ఓల్గా డి) నైలు

33. భారతదేశంలో ఎత్తయిన జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
ఎ) మహానది బి) దామోదర్
సి) శబర్మతి డి) శరావతి

34. వీటిలో ప్రపంచంలో అతిపెద్ద డెల్టాను కలిగి ఉన్న నది?
ఎ) గంగా బి) సింధూ
సి) గోదావరి డి) కృష్ణా

35. U ఆకారపు లోయలను ఏర్పాటు చేసేవి?
ఎ) నదులు బి) సముద్రాలు
సి) గాలులు డి) హిమానీ నదాలు

36. ట్రోపో ఆవరణం సగటు ఎత్తు ఎన్ని కి.మీ.?
ఎ) 8 బి) 10 సి) 13) డి) 18

37. ట్రోపో ఆవరణం ఎత్తు ఎక్కువగా ఎక్కడ ఉంటుంది?
ఎ) భూమధ్య రేఖ బి) ధృవాలు
సి) ఆయన రేఖలు డి) పైవన్నీ

38. నీటి బిందువులు, బాష్పీభవనం, అవపాతం ఏ పొరలో కనిపిస్తాయి?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మీసో

39. అన్నిటి కంటే పైన ఉండే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మీసో సి) థర్మో డి) ఎక్సో

40. ఓజోన్ పొర ఏ ఆవరణంలో ఉంటుంది?
ఎ) ట్రోపో బి) స్ట్రాటో సి) థర్మో డి) మీసో

41. అయానో ఆవరణం అని దేనికి పేరు?
ఎ) మీసో బి) థర్మో సి) ఎక్సో డి) స్ట్రాటో

42. వీటిలో ఎత్తుకు వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గే ఆవరణం?
ఎ) స్ట్రాటో బి) మీసో సి) థర్మో డి) ట్రోపో

43. 'సాధారణ క్షీణత క్రమం' అంటే?
ఎ) పైకి వెళ్తున్న కొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
బి) వాతావరణ పీడనం క్రమంగా క్షీణించడం
సి) గాలిలో నీటి ఆవిరి శాతం తగ్గడం
డి) ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గడం

44. వీటిలో సమశీతోష్ణ మండలాల్లో వీచే పవనాలు?
ఎ) వ్యాపార పవనలు బి) పశ్చిమ పవనాలు
సి) ధృవ పవనాలు డి) ఆగ్నేయ పవనాలు

45. 'మౌసమ్' అనే పదం ఏ భాష నుంచి వచ్చింది?
ఎ) హిందీ బి) గ్రీక్ సి) అరబిక్ డి) రోమన్

46. 'చినూక్' అనే పదానికి అర్థం?
ఎ) భారీ వర్షం బి) మంచును తినేది
సి) మంచు తుపాను డి) వడగాలులు

47. ఆల్ప్స్ పర్వతాల మీదుగా వీచే ఉష్ణ పవనం?
ఎ) చినూక్ బి) ఫోన్ సి) లూ డి) ఫ్యూనా

48. భారతదేశంలో మే-జూన్ నెలల్లో వీచే పవనాలు?
ఎ) పాంపెరో బి) ఫ్యూనా సి) చినూక్ డి) లూ

49. బాగా ఎత్తులో ఉన్న మేఘాలను ఏమని పిలుస్తారు?
ఎ) సిర్రస్ బి) క్యుములస్
సి) నింబస్ డి) స్ట్రాటస్

50. ఒరోజెనిక్ వర్షపాతం అని దేనిని అంటారు?
ఎ) సంవాహన వర్షపాతం బి) పర్వతీయ వర్షపాతం
సి) చక్రవాత వర్షపాతం డి) పైవేవీ కావు

51. సైక్లోన్ అనే ఇంగ్లీష్ పదానికి మూలమైన గ్రీక్ పదం కైక్లోస్ అంటే అర్థం?
ఎ) తుఫాను
బి) చక్రీయ వర్షపాతం
సి) తిరుగుతున్న
డి) భారీ వర్షం

52. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటి ఆవిరిని ఏమంటారు?
ఎ) ద్రవీభవనం
బి) బాష్పీభవనం
సి) ఆర్ద్రత
డి) అవపాతం

53. అవపాతం ఏ రూపంలో ఉంటుంది?
ఎ) వర్షం బి) మంచు
సి) తుషారం, వడగండ్లు డి) పైవన్నీ

54. గాలి వేగాన్ని కొలిచే పరికరం?
ఎ) హైగ్రో మీటర్ బి) అనిమో మీటర్
సి) స్పీడో మీటర్ డి) బారమితి

55. ఆక్స్‌భో సరస్సులు వేటి ద్వారా ఏర్పడతాయి?
ఎ) గాలి ప్రవాహాలు బి) క్రమక్షయం
సి) నదీ ప్రవాహాలు డి) సముద్ర ప్రవాహాలు

56. జెట్ విమానాలు ఎగరడానికి అనుకూలమైన పొర?
ఎ) ట్రోపో ఆవరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) మీసో ఆవరణం డి) థర్మో ఆవరణం

57. పశువులకిచ్చే ఔషధాల్లో డైక్లోఫినాక్‌ను వాడటం వల్ల అంతరించే స్థితికి చేరిన జాతి?
ఎ) పిచుకలు బి) రాబందులు
సి) చిరుతలు డి) పైవన్నీ

58. క్యోటో ప్రోటోకాల్ తీర్మానం చేసిన సంవత్సరం?
ఎ) 1995 బి) 1997 సి) 2000 డి) 2002

59. క్యోటో ప్రోటోకాల్ ప్రకారం హరిత గృహ వాయువును ఎంత శాతం కంటే తక్కువ చేయాలని తీర్మానించారు?
ఎ) 2 బి) 3.7 సి) 5.2 డి) 6.4

60. ఏ గడ్డి భూములను యురేషియాలో 'స్టెప్పీలు' అంటారు?
ఎ) ఉష్ణమండల బి) సమశీతోష్ణ మండల
సి) టండ్రా డి) పైవేవీ కావు

Answers

1) డి	13) ఎ	25) డి	37) ఎ	49) ఎ
2) సి	14) డి	26) సి	38) ఎ	50) బి
3) ఎ	15) బి	27) ఎ	39) డి	51) సి
4) బి	16) ఎ	28) సి	40) బి	52) సి
5) సి	17) బి	29) బి	41) బి	53) డి
6) బి	18) సి	30) ఎ	42) డి	54) బి
7) ఎ	19) ఎ	31) బి	43) ఎ	55) సి
8) డి	20) బి	32) ఎ	44) బి	56) బి
9) సి	21) డి	33) డి	45) సి	57) బి
10) సి	22) సి	34) ఎ	46) బి	58) బి
11) సి	23) డి	35) డి	47) బి	59) సి
12) డి	24) ఎ	36) సి	48) డి	60) బి

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిసబిలిటీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరరీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075 **వెబ్‌సైట్:** www.ccrtindia.gov.in

ఫెలోషిప్స్

ఎన్ఐటీ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జూనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

జూనియర్ రీసెర్చ్ ఫెలో: 01

అర్హత: ఎంటెక్/ఎంఇ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్)

ఫెలోషిప్: మొదటి రెండు సంవత్సరాలు రూ.25,000. చివరి సంవత్సరం రూ.28,000.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 10

చిరునామా: Asst. Registrar, SRICCE, National Institute of Technology, Rourkela–769 008

